




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 19 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 144 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 19 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 144 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

2027 నాటికి సాకారమయ్యేలా కృషి

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు

రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం

**హైదరాబాద్,ఆగస్ట్18:** బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.





## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్

ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి

ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు



## చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

జిఎస్టీతో కుదేలయిన చేనేత రంగం -ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్,ఆగస్ట్18:** చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జిఎస్టీ భారంతో చేనేత కుదేలయ్యిందన్నారు. చేనేతలను ఆదుకునేందుకుప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం



## అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

వాయుగుండంగా మారనున్నట్లు వెల్లడి -మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

హైదరాబాద్,ఆగస్ట్18:అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడురోజులు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. మంగళవారం వరకు వాయుగుండంగా మారి మధ్యాహ్నం వరకు దక్షిణ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది



## అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

గచ్చిబౌలి కార్యాలయానికి సిఎం శంకుస్థాపన

అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి

**హైదరాబాద్,ఆగస్ట్ 18:** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన



## సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన

సచివాలయం ఎదురుగా సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం

డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఆగస్ట్ 18:** సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు.



# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

తెలంగాణకు మూడు రోజులు రెయిన్ అలర్ట్ జారీ చేసింది భారత వాతావరణ శాఖ. ప్రస్తుతం వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రుతుపవన ద్రోణి, ఉపరితల ఆవర్తనం కారణంగా వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. భారీ నుంచి అతి భారీ, అత్యంత భారీ

వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. భద్రాద్రి, మహబూబాబాద్ ,ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

ఆదిలాబాద్, హన్మకొండ, కామారెడ్డి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్జ్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులు అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది. సిద్దిపేట జిల్లాలోని గౌరారంలో రికార్డ్ స్థాయిలో 23.6 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సిద్దిపేటలోని ములుగులో 18.65 సెం.మీ మెదక్ లోని ఇస్లాంపూర్ లో 17.95, కామారెడ్డిలోని పిట్లం లో 17.5 , యాదాద్రి భువనగిరి లోని అడ్డగూడూరు లో 16.48 సంగారెడ్డిలోని కంగ్టి లో 16.9 సెంటీ-మీటర్ల అతి భారీ వర్షపాతం నమోదు అయ్యింది. యాదాద్రి భువనగిరి 16.4 , కామారెడ్డి 16 నిజామాబాద్ 13 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. తెలంగాణ వ్యాప్తంగా 29 ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ లోని హైదర్ నగర్ 4.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. మల్కాజిగిరిలో 4.4, కూకట్ పల్లి 4.3 కాప్రా శేర్లింగంపల్లి 4.2 , కుత్బుల్లాపూర్, అల్వాల్,బీహెచ్ఇఎల్ , రామచంద్రపురం 4 సెం.మీ. నేరేడ మెట్, ఉప్పల్ మల్లాపూర్ గాజులరామారం, లింగంపల్లి, మౌలాలి , ముషీరాబాద్ ,సఫిల్గుడా షేక్ పేట,బంజారా హిల్స్ పటాన్ చెరు, చందానగర్, ఖైరతాబాద్ బోరబండ మూడు సెంటీ-మీటర్ల వర్ష పాతం నమోదయ్యింది.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే

హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

హైదరాబాద్,ఆగస్ట్18 రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు

సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాట య్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా డమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను

ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్ధం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్ధతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటులో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వంతప్పిదాలు ఉంటే నిలదీయండి. అలాగే గతంలో తమ పాలనకాలంలో జరిగిన తప్పులంటే క్షమాపణలు కోరండి.

# కూకట్‌పల్లిలో దారుణ హత్య

హైదరాబాద్,ఆగస్ట్18(ఆర్ఎన్ఎ): కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీ-న చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు- అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు- సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కోరారు.బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటు-కు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు.

ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు-, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టు-బడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టు-కొని కాపాడాలి అన్నారు.

# చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటం తోపాటు- నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర

చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది.

# కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

హైదరాబాద్,ఆగస్ట్ 18: 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్సిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు

అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కోండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ-ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# ధనిక నేతలకు పెన్షన్ ఎందుకు !

**సుల్తానాబాద్, అక్షరం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు18,**

**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**




కోట్లాది రూపాయల ఆస్తులు కూడబెట్టిన రాజకీయ నేతలు కూడ ప్రభుత్వ పింఛను తీసుకుంటున్నారు. ప్రజలకు సేవ చేయాలని వచ్చామని చెబుతూ, పదవులు పోయాక మాత్రం అదే ప్రజల పన్నులను పెన్షన్ పేరిట పొందుతున్నారు. ఇది సేవా ధర్మమా, లేక శాశ్వత జీవనాధారమా? ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారికి పదవికాల అనంతరం నెలవారీ పెన్షన్ వస్తోంది. పదవుల్లో ఉన్న సమయంలో ప్రభుత్వ ఖర్చుపై అందుకున్న సౌకర్యాల జాబితా విస్తారమైనదే. పదవుల అనంతరం కూడ ప్రజల పన్నుల్లోంచి పెన్షన్ పొందడం సబబు గా లేధు. చాలామంది మాజీ ఎమ్మెల్యేలు, కోట్ల రూపాయల ఆస్తులుతో జీవితం గడుపుతున్నారు. కోట్ల సంపద, వందల ఎకరాల భూములు, బినామీ ఆస్తులు, కార్లు , విదేశీ ప్రయాణాలు,పెద్ద పెద్ద ధనిక విదేశీ యూనివర్సిటీల్లో పిల్లల చదువులు, ఇలా అన్నీ హంగులు కలిగి ఉన్న ప్రజా సేవకులకు, పెన్షన్ ఇవ్వడంలో అర్ధం లేధు. పదవుల్లో ఉన్నప్పుడూ అన్నీ సౌకర్యాలు ఉపయోగించుకుని ఆ తర్వాత కూడ ప్రజా ధనం పెన్షన్ పేరిట ఇవ్వడం సరైంది కాదేమో ! ప్రస్తుత రాజకీయ పరిస్తితులలో పెన్షన్ తీసుకుని జీవితం గడిపే వారున్నారంటే నమ్మశక్యం కానీ విషయం. ఖరీదైన కారు లేని శాసన సభ్యుడు ఒక్క రైనా ఉన్నారా అంటే వేదకాల్సిందే. కోట్లు ఖర్చు పెట్టె ఆర్ధిక బలం ఉన్న వారికే పార్టీ టిక్కెట్ ఇచ్చే ఈ పరిస్ధితుల్లో నాయకులు పదవి అనంతరం కేవలం పెన్షన్ ఆధారంగా బతికే పరిస్ధితులు ఉన్నాయా.! మనల్ని మనం ప్రశ్నించుకుంటే జవాబు దొరుకుతుంది. నాయకులు ఎంత మంధి గాంధేయ మార్గం లో ఆర్భాటాలు లేకుండా ప్రజల మద్య జీవితం గడుపుతున్నారు ? ఎంత మంధి నాయకులు నిజంగా పెన్షన్ కు అర్హులూ అనే విషయాన్ని విశ్లేషిస్తే, ఒక్కరిద్దరు కూడ పెన్షన్ తీసుకునే స్ధానంలో లేరనే జవాబు వస్తుంధి. ఒకప్పుడు కేవలం 'సేవే' పరమార్ధం గా జీవించిన మహనీయులు ఉండేవారు , వారికి పెన్షన్ అవసరం,కానీ ఇప్పుడు ఆ పరిస్తితులు లేవు గతం లో మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు పెన్షన్‌ను స్వయంగా తిరస్కరించిన ఉదాహరణలు చాలా ఉన్నాయి. అటువంటి నేతలను ఆదర్శంగా తీసుకుని నేటి నాయకులు మసలుకోవాలి. వారే నిజమైన ప్రజా సేవకులుగా గుర్తిండి పోతారు. ప్రబుత్వాలు కూడ అర్హులైన నాయకులను ప్రక్షాళన చేసి పెన్షన్ ఇవ్వాలి. సమాజం లో రెండు పూటలా తిండి లేని అభాగ్యులు, ఉద్యోగాల కోసం తపించే యువత చిన్న చిన్న ఆర్థిక సహాయలకై ఎదురు చూస్తున్న సామాన్య జనం ఎందరో ఉన్నారు. ప్రజా ధనం సరైన అర్హులకు చెందేలా ప్రబుత్వాలు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు అలాంటి మార్పును కోరాలి. ప్రబుత్వం కూడ ఈ పాత విధానానికి స్వస్తి చెప్పి ఈ నిధులు అసలైన అర్హుల కోసం మళ్లించే చర్యలు తీసుకోవాలి. ఒక్కసారి ఎమ్మెల్యే అయితే చాలు జీవితాంతం ఆదాయం అనే పద్ధతికు ముగింపు పలకాలి. ప్రజలు స్పందించాల్సిన సమయం ఇది. ప్రజాస్వామ్యంలో నాయకులు ప్రజల సేవకులుగా ఉండాలి. ప్రజలపై భారం కాకూడదు. ప్రజలే దీనిపై చైతన్యంతో స్పందించాలి. ప్రశ్నించాలి. అప్పుడే ఇలాంటి ఖర్చుల నుంచి మనల్ని మనం కాపాడుకోగలం

## గుండు సోమయ్య పార్థివదేహానికి నివాళు లర్పించిన గంట సంజీవరెడ్డి,మండల కాంగ్రెస్ అల్లం నాగేశ్వర్ రావు.



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 18/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండు గోపాల్ తండ్రి గుండు సోమయ్య అనారోగ్యంతో మృతి చెందిగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు. వారితోపాటు మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్,కూరెల్లి సతీష్,వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, కటం రామ్ రెడ్డి,సంకేపెల్లి చిన్న రెడ్డి,కనుకుల రాంబాబు,మహేష్, కముటం సురేందర్, కొంతం కోటి, తదితరులు ఉన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఆగస్ట్ 18,అక్షరం న్యూస్.**



సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణం లోని సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు బిరుదు కృష్ణ, మహమ్మద్ రఫీక్, రజక శ్రేణులు నిట్టూరి శ్రీనివాస్, రాజేశం హాజరై, పాపన్న చిత్రపటానికి గౌడ సంఘ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాపన్న జయంతి అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు అంతటి లచ్చయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, బాలసాని కరుణాకర్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, అనపురం శ్రీనివాస్ గౌడ్, మంద శివ గౌడ్, కొయ్యడ వెంకటేష్ గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్, వీరయ్య గౌడ్, పంతంగి శ్రీనివాస్ గౌడ్, పొన్న మధుకర్ గౌడ్, రమేష్ గౌడ్, తో పాటు గౌడ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బహుజనుల బాహుబలి సర్వాయి పాపన్నతెలంగాణ రాష్ట్ర గౌడ సంఘంరాష్ట్ర నాయకుడు వై కుమార్ గౌడ




**జనగామజిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 18:**

మొగలాయి సామ్రాజ్యవాదులను గడగడలాడించిన బహుజన పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల పాలిట బాహుబలి అని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు వై.కుమార్ గౌడ్ అన్నారు. మూడున్నర శతాబ్దాల క్రితమే బహుజనులకు రాజ్యాధికారం రావాల్సిన అవసరం ఉందని నిరూపించిన బహుజన పోరాట విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు వై.కుమార్ గౌడ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం నాయకులు కోళ్ల శ్రీనివాస్. లక్ష్మయ్య, చంద్రయ్య, చెరుకు నర్సింహులు. కోళ్ల రాజు, రంగు శ్రీనివాస్, వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్. బీఆర్ఎస్ నాయకులు ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్. చంద్రమౌళి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖిలాషాపురం పాఠశాల రూపురేఖలు మారుస్తా

## స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 18:**

విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ వారు అత్యుత్తమ స్థాయికి ఎదగడానికి అంకిత భావంతో కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైననే ఉందని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్, పీఎం శ్రీ అటల్ టింకరింగ్ ల్యాబ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా అప్ గ్రేడ్ కావాల్సిన అవసరం ఉందని, పాఠశాల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తే ఆరు నెలల్లో పాఠశాల రూపురేఖలు మార్చడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో భవిష్యత్తు తరాలకు మరింత మెరుగైనా విద్య అందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలతో పని చేయాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను బోధిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు భారతీ రవిందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, బొల్లం అజయ్ మణికంఠ. ఎంఇవో రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బహుజనులకు రాజ్యాధికారాన్ని పరిచయం చేసింది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**పెద్దపల్లి రూరల్ ఆగష్టు 18 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర కుమారస్వామి గౌడ్ మామిడి ఓదెలు గౌడ్ మాజీ సర్పంచ్ మామిడి తిరుపతి గౌడ్ రవీందర్ గౌడ్ రాకేష్ గౌడ్ తిరుపతి గౌడ్ వినయ్ గౌడ్ రాజు గౌడ్ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ పాఠశాల సమస్య క్లియర్..స్థానిక నాయుకులు ప్రధానోపాధ్యాయుడి వినతి కి స్పందించిన కలెక్టర్ ఫ్రీ కాస్ట్ కాంపౌండ్ వాల్ ఏర్పటు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-18(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండల కేంద్రం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పెద్ద మంచి నీళ్ల బావి కలదు (అంబేద్కర్ నగర్) గత 25సంవత్సరాలనుండి ఎలాంటి సంపూర్ణ రక్షణ లేకుండా తాత్కాలిక రక్షణ ఏర్పటు చేయడం తో పాఠశాల కు వచ్చే విద్యార్థులు భయం వస్తుండే వారు. ప్రమాద కరమైన బావి కి గోడ నిర్మించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఘా దృష్టి కి తీసుకెళ్లారు. ఈ విషయం పై వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు వెంటనే బావి చుట్టూ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జరిచేయడం తో మేజర్ గ్రామ పంచాయతీ నిధులు రూ, 35000వేల రూపాయల తో ఫ్రీ కాస్ట్ వాల్ ఏర్పటు చేశారు. నిర్మాణ ఏర్పటు కు సహకరించిన ఎంపీడీఓ, ఎంపివో,గ్రామ పంచాయతీ కార్యదర్శి కి మండల మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ కు బాను కు ప్రధానోపాధ్యాయులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ ఉపాధ్యాయులు బాధవేణి అంజా గౌడ్ లు కృతజ్ఞతలు తెలిపారు




## ఆగస్టు 22 లోపు వసతి గృహాల ఆహార పదార్థాల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

### జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

**పెద్దపల్లి, టౌన్ ఆగస్టు -18 అక్షరం న్యూస్**

ఆగస్టు 22, సాయంత్రం 5 గంటల లోపు పెద్దపెల్లి జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన ఆహర పదార్థాల సరఫరా కోసం టెండర్లు దాఖలు చేయాలని లిజిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్‌లి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 2025-26 విద్యా సంవత్సరానికి అవసరమైన కిరాణా సరుకులు కూరగాయలు పండ్లు స్కిన్లెస్ చికెన్ మటన్ క్యాటరింగ్ సేవలు చేయుటకు ఆసక్తి గల వ్యక్తులు నుండి సీల్డ్ రిటెండర్లు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి గలవారు ఆగస్టు 22 లోపు తమ టెండర్లు దాఖలు చేయాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి.

### ఏ ఏస్ పి శివం ఉపాధ్యాయ.

**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్ట్ 18/అక్షరం న్యూస్:-**

మన్యంలో మావోయిస్టుల కదలికలపై ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాద్యాయ అన్నారు.సోమ వారం వెంకటాపురం పోలీస్ స్టేషన్ ను ఆకస్మి కంగా తనికీ చేశారు. స్టేషన్ రికార్డులు,స్టేషన్ పరిసరాలను పరిశీలించారుఆనంతరం సిబ్బంది పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో లోపాలను సరిదిద్దుకుంటూ విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో వెంకటాపురం సీఐ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు, పి ఎస్ ఐ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ఎస్ కేఫ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అల్లం నాగేశ్వర్ రావు.

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 18/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మండలం పరిధిలో గోపియా తండాకి చెందిన వీరన్న ఉప్పరపల్లి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎన్ఎస్ కేఫ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండారు దయాకర్,బాలు నాయక్,ఎండీ తాజోద్దీన్,అల్లం శ్రీకాంత్,అల్లం నిరంజన్,అల్లం గణేష్, పరకాల కుమార్,తోట అఖిల్,ఎండీ సమీర్,తండా వెంకటేశ్వర్లు, పరమేష్, కిరణ్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
**రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి**
**యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు**
**ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు.. రైతులు ఆందోళన చెందవద్దు**
**యూరియా, ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**






**ఖమ్మం,ఆగష్టు 18 (అక్షరం న్యూస్)**

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావుతో కలిసి సోమవారం యూరియా, ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావుతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురవడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మొక్కజొన్న వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం జరిగిందని తెలిపారు. మన దగ్గర ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ తో రైతులకు సరఫరా చేస్తున్నట్లు అన్నారు. రాబోయే 15 రోజుల పాటు యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్ సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటి కప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించా లని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా, శాస్త్రీయంగా కేటాయింపులు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరాపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా యూరియా కోసం రైతులు ఇబ్బంది పడరాదని, ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ అవసరం ఉన్న మేరకు యూరియా సరఫరాకు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేదని ఈ సందేశం ఫీల్డ్ లెవల్ లో వెళ్ళాలని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా కొరత ఉంటే తనకు తెలియజేయాలని వెంటనే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తెప్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా మార్క్ ఫెడ్ అధికారిణి సునీత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో సత్వరమే పూర్తి చేయండి

**మధిర పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**ఖమ్మం,ఆగష్టు 18 (అక్షరం న్యూస్)**

మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధిర పట్టణ సమగ్ర అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నెలకు ఒకసారి మున్సిపల్ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్ సి), ప్రతి 15 రోజులకు సీఈ స్థాయి అధికారులు విధిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. నాణ్యతతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రగతికి సంబంధించి ప్రతి వారం, 15 రోజులు, నెల రోజులు వ్యవధిలో టార్గెట్ లు నిర్దేశించుకుని ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి సంబంధించి మధిర పట్టణ ప్రజలకు సవివరంగా తెలియజేయాలని, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రతిష్టాత్మమైన ఈ ప్రాజెక్టు పనులపై నేను తరచూ సమీక్ష చేస్తానని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. అమృత్ స్కీం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు, జాలి మూడు నుంచి మధిర పట్టణానికి తాగునీటి సరఫరా పనులకు సంబంధించిన అంశాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతున్నప్పటికీ స్వల్ప అంతరాయాలు లేకుండా భవిష్యత్తులోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాలిమూడి నుంచి మధిర పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ప్రణాళికలు రూపొందించినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. వైకుంఠధామం లో జరుగుతున్న పనులను డిప్యూటీ సీఎం సమీక్షించారు. వైకుంఠధామం భూములను ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పనులపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ వైకుంఠ దామం తరహాలో మధిర వైకుంఠధామం నిర్మాణం జరగాలని ఆదేశించారు. నెల రోజులు అంబేద్కర్ స్టేడియం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలి తప్ప రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను సమీక్షించారు. మధిర మున్సిపల్ నూతన భవన నిర్మాణ ప్రణాళికలు, ఎలివేషన్ పనుల పైన సమీక్షించారు. పర్యాటక, మున్సిపల్, రోడ్లు భవనాల ఈ మూడు శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ట్యాంక్ బండ్, ఇతర నగర సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ. టికే శ్రీదేవి, పబ్లిక్ హెల్త్ ఈఎన్ సి భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**గతం కంటే అధికంగా 3250 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా**
**ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి**
**15 రోజులకు ఒకసారి 2 దఫాలుగా యూరియా చల్లితే మెరుగైన ఫలితాలు**
**యూరియా సరఫరాపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం,ఆగష్టు 18 (అక్షరం న్యూస్)**

జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం 2700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా గందరగోళానికి గురి కావద్దని అన్నారు. రైతులు ప్రస్తుత అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. ఎకరం భూమికి బస్తా యూరియా వేయాల్సి వస్తే ఒకేసారి వేయకుండా 15 రోజులలో 2 దఫాలుగా యూరియా చల్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి రైతుల అవసరం మేరకు మాత్రమే యూరియాను అమ్మేలా చూడాలని అన్నారు. కల్లూరు, తల్లాడ ప్రాంతంలో మరింత మానిటరింగ్ అవసరమని అన్నారు. ఏ.ఈ.ఓ లతో సమన్వయం చేసుకుంటూ లైన్లు లేకుండా సజావుగా యూరియా అమ్మాలని అన్నారు.

వ్యవసాయ విస్తరణ అధికారులు తన పరిధిలో రైతులు ఒకేసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు చెప్పులు లైన్ లో పెడ్తున్నారు అనే పరిస్థితి ఉంటే సంబంధిత సొసైటీ అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, రైతులు నిర్దేశించిన టైంలో వచ్చి 10 నుంచి 15 నిమిషాలలో యూరియా తీసుకొని వెళ్లేలా ఉండాలని అన్నారు. యూరియాను అధికంగా కొంటున్న, తరచుగా కొంటున్న వారిని గుర్తించాలని అన్నారు. సన్న, చిన్నకారు రైతులకు యూరియా బ్యాగుల సరఫరాను ప్రాధాన్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా డైవర్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రోజు యూరియా స్టాక్ వివరాలు అందరికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఒక చోట అధిక సంఖ్యలో రైతులు యూరియా కోసం వస్తే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తీసుకుని వచ్చి పంపిణీ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ రైతులు ధర్నా చేయాల్సిన అవసరం లేదని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా సేల్ పెంచాలని అన్నారు. యూరియా అందుబాటులో ఉన్న కొంత మంది కావాలని తప్పుడు ప్రచారాలు చేసి రైతులతో ధర్నా చేయించాలని చూస్తున్నారని, అవసరం ఉన్న చోట స్టాక్ కేటాయించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# వరద పరిస్థితిపై ముందస్తు అంచనాకు సిసి కెమెరా ల ద్వారా పర్యవేక్షణ

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**24/7 సిసి కెమెరాలతో పటిష్ట నిఘా**
**ఆకేరు, మున్నేరు వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం,ఆగష్టు 18 (అక్షరం న్యూస్)**

గత సంవత్సర అనూహ్య వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆకేరు, మున్నేరు ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, గత సంవత్సర అనూహ్య వరదల దృష్ట్యా ముందస్తుగానే వరద పరిస్థితి తెలుసుకొని, సహాయక చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై వరదల గురించి, ముందస్తుగా తెలియడానికి ఆకేరు వాగుకు సంబంధించి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం వద్ద, మున్నేరు కు సంబంధించి డోర్నకల్ వద్ద సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసి, 24/7 గంటలు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి కెమెరా లను కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్, కలెక్టర్ ఛాంబర్ కు అనుసంధానం చేసి, 24 గంటలు నీటి ప్రవాహం ప్రత్యక్షంగా చూస్తూ, ప్రమాద పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి, అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా నష్టం వాటిల్లకుండా సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేలా చర్యలు చేపట్టవచ్చున్నారు. ఇట్టి కెమెరా తో అధికారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా పరిస్థితి ని పర్యవేక్షణ చేయవచ్చున్నారు. ఇప్పటికే మున్నేరు, ఆకేరు నదుల పరివాహక ప్రాంతాల సంబంధిత అధికారులతో వర్షం, వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో అధికారులు, లష్కర్ తదితర సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవసరం ఉండదన్నారు. ఖమ్మం కాల్వ ఒడ్డు లోని ఇదే తరహా సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. నిరంతరం ఆకేరు, మున్నేరు ప్రవాహం, నీటి మట్టం కెమెరాల ద్వారా చూస్తూ, ముంపు ప్రాంతాల ప్రజలకు వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని, అధికారులకు ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టుటకు, ప్రజలు సురక్షితంగా ఉండే అవకాశం వుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఈనెల 23న జాబ్ మేళా

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్**

**భద్రాచలం,ఆగష్టు 18 (అక్షరం న్యూస్)**

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల పరిదిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈ నెల 23న బయోకాన్ కంపెనీ హైదరాబాద్ లో అప్రెంటిస్ గా పని చేయడానికి జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హతలు: 2024-25 బ్యాచ్ ల నుండి ఫ్రెషర్లు ఎంపిక ప్రక్రియకు అర్హులని, బియస్సి, కెమిస్టరీ యమ్ యస్ సి. కెమిస్టరీ/ డిప్లొమా కెమికల్/ బిటెక్- కెమికల్ చదవి ఉండవలెనని,సంవత్సర కాల అప్రెంటిస్ శిక్షణకు గాను నెలకు రూ. 10,000/- స్టైఫండ్ ఇవ్వబడునని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో 2025 ఆగస్టు 23వ తేదీ ఉదయం 09.00 గం.ల నుండి 12.00 గం.ల వరకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణం లో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ లో ఇంటర్వ్యూకి హాజరు కాగలరని కోరుతూ, పూర్తి సమాచారం కొరకు 9063839994,6302608905 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని ఆయన కోరారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ యోగేష్

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.

**నారాయణపేట,ఆగష్టు 18 (అక్షరం న్యూస్)**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 06 మంది ఫిర్యాదుదారుల దగ్గర నేరుగా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ ఐఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.ప్రజలకు పోలీస్ శాఖను మరింత చెరువ చేయడమే లక్ష్యంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ఫిర్యాదులను ఆన్లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పి తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.



# గతం కంటే 6 వేల మెట్రిక్ టన్నుల అధికంగా యూరియా రైతులకు సరఫరా

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి**

**ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపు**

**నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుంది**

**ఆగస్టు 26న విదేశాలలో ఉద్యోగ అవకాశాల పై యువతకు అవగాహన కల్పన**

**టాస్క్ కోర్సులలో నిరుద్యోగ యువత రిజిస్టర్ చేసుకోవాలి**

**యూరియా లభ్యత, ఇందిరమ్మ ఇండ్ల, యువతకు ఉపాధి తదితర అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 18 అక్షరం న్యూస్**

గత సంవత్సరం కంటే 6000 మెట్రిక్ టన్నులు అధికంగా నేటికీ రైతులకు యూరియా సరఫరా చేసామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, టామ్ కామ్, ఏటిసి/ఐటిఐ సీట్ల లభ్యత, టాస్క్, ఎన్.ఎ.సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రస్తుత వానాకాలం సీజన్ లో గత సంవత్సరం కంటే నేటికీ 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అధికంగా సరఫరా చేశామని అన్నారు. మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని , రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల, ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి వస్తాయని అన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెచ్చుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్ర లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళ్తుందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పటి వరకు 3926 లబ్ధిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని, 1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయని అన్నారు పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరు పేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని , మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకో కుండా జాగ్రత్తలు పాటించామని, ఇసుక, మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని, మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని, మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.న్యాక్ కేంద్రం ద్వారా వినోద రంగంలో మూడు నెలల అందిస్తున్నామని, దీనికి చెల్లించాల్సిన ఫీజులో జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాక్ కేంద్రం ద్వారా కోర్సులు నేర్చుకున్న యువతకు మల్టీనేషనల్ కంపెనీలలో 3 నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభిస్తున్నాయని, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాసైన నిరుద్యోగులు ముందుకు వచ్చి కోర్సులకు టాస్క్ కోర్సులలో రిజిస్టర్ కావాలని అన్నారు.ఐటిఐ, ఏటీసీ కేంద్రాలలో అవసరమైన ఆధునిక యంత్రాలను అందుబాటులో పెట్టామని, ఈ కోర్సులలో సీటు కోసం ఆగస్టు దరఖాస్తుల స్వీకరిస్తామని, టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీ కేంద్రాలను నడుపుతున్నామని, ఈ కోర్సులు చేసిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా, 2 దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లారపు సంతోష్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-18(అక్షరం న్యూస్)**



రాజన్న సిరిసిల్ల బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మల్లారపు సంతోష్ రెడ్డి నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థి నాయకునిగా, యువ మోర్చా మండల అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా, బిజెపి సభ్యత్వ నమోదు కన్వీనర్ గా తాను చేసిన సేవలను గుర్తించి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, నియామకానికి సహకరించిన కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని సంతోష్ రెడ్డి తెలిపారు. బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు కష్టపడతానని ఆయన చెప్పారు.సంతోష్ నియామకం తో పలువురు శుభాకాంక్షలు తెలిపారు

## ముస్తాబాద్ మండలంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -18(అక్షరం న్యూస్ )**

జిల్లా ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. చీకోడ్, నామపూర్ అవునూర్, మద్దికుంటతదితరు గ్రామల లో గౌడ కులస్తులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు.నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమాలల్లో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న తాలిపేరు జలాశయం



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగస్టు 18/ అక్షరం న్యూస్/**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గాను దిగువన ఉన్న తాలిపేరు ప్రాజెక్టు రిజర్వాయర్ లోనికి భారీ వరద నీరు వచ్చి చేరింది.దాంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లును ఎత్తి ఇరవై నాలుగు వేల డేబై ఎనిమిది క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న గోదావరి నది లోనికి విడుదల చేశారు.రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 74 మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 72.31 మీటర్లు ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

## ఆత్మగౌరవాన్ని పెంపొందించిన సర్వాయి పాపన్న

**మండల కేంద్రం లో పాపన్న జయంతి వేడుకలు**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -18(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ గౌడ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి హాజరై నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడితులు బహుజనులు దళిత, బడుగు , మైనార్టీ వర్గాలు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు మహెూన్నతుడు సర్వాయి పాపన్న గౌడ్ అని స్మరించుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారని. సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకుని సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం పక్కన విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ మంత్రులతో కలసి నిర్వహించారన్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ సుమారు 350 ఏళ్ల క్రితం ఆనాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు , నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మరాఠయోధుడు చత్రపతి శివాజీ సమకాలికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు.తెలుగు గడ్డపై తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను 6 నెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరులు అని వెల్లడించారు ఈ కార్యక్రమం లో గౌడ సంఘము సభ్యులు పాల్గొన్నారు

# యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

**..రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం**

**రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి**

**పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు**

**యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 18 అక్షరం న్యూస్!**

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు తో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. లిఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. ఎన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.లిసీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ,లి రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్



టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డి.సి.పి.కరుణాకర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దంపేటలో ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 18 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైన పెద్దంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ మంథనిఆర్డీవో సురేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఎకరా 12 గుంటలు ( 1.12 ) భూమిలో 52 ఇండ్ల సంబంధించి నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మరియు పునరావాసం, పునఉపాధి కల్పనపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు మాట్లాడుతూ 52 కుటుంబాల సంబంధించి ఆర్ అండ్ ఆర్ పునరావసం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల సెంటనరీ కాలనీ వకీల్ పల్లె ఫ్లాట్స్ లోకి లేక జేఎన్టీయూ కాలేజీ వద్ద గల భూమిని కేటాయించాలని, లేక కమాన్పూర్ మండలం పెంచికల్పేటలో,గ్రామ వనదేవతలను తరలించిన పక్కన గల భూమిలో కేటాయించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ పూర్తి అయ్యేవరకు గ్రామానికి సంబంధించి ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే పథకాలు గాని వివిధ పథకాలు అందే విధంగా చూడాలని, అలాగే ఉపాధి కల్పించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుమన్ ఎంపీడీవో భద్రి శైలజ రాణి, ఆర్ ఐ రవిశంకర్, సింగరేణి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 17/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్,సర్దార్ పాపన్న గౌడ్ యొక్క త్యాగస్ఫూర్తి,పోరాట పటిమ, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజల గర్వకారణమని,ఆయన ఆలోచనలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జయంతి వేడుకలకు ప్రత్యేకతను చేకూర్చారు.

## మారుతున్న సమాజానికి అనుగుణంగా పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

**– కేశవరం ప్లాంట్ అధిపతి మండల శ్రీనివాస్ రెడ్డి**




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 18 అక్షరం న్యూస్:**
విద్యార్థులు నేర్చుకోవాలనే ఆరాటం, ఆతృత ఉంటేనే రాణిస్తారని, మారుతున్న సమాజానికి అనుగుణంగా పరిజ్ఞానం పెంచుకుంటేనే పోటీ ప్రపంచంలో రాణిస్తారని కేశోరాం ప్లాంట్ అధిపతి మండల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో కొత్తగా చేరిన నూతన విద్యార్థులకు సోమవారం ఓరియేంటేషన్ కార్యక్రమం ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా కేశోరం ప్లాంటు అధిపతి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అతిథులుగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ హాజరై ప్రసంగించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సబ్జెక్టుకు సంబందించిన విషయ పరిజ్ఞానం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బేసిక్ పరిజ్ఞానంతో పాటు విషయ పరిజ్ఞానం నేర్చుకోవాలని సూచించారు. నేటి కాలంలో మంచి సౌకర్యాలు ఉన్నా వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు దొరకడం లేదన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొవాలన్నారు. కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు. డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతను గుర్తెరిగి చదువుకోవాలన్నారు. గొప్పగా ఆలోచన చేయాలన్నారు. శ్రమ, కష్టంతోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించు కోగలరన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికపై కన్నేసి ఉంచాలన్నారు. వైస్ ప్రిన్సాల్ ఎం ఉదయ్కుమార్ నియమనిబందనలు వివరించారు. ఇటీవల నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో మంథని సిఐ కె రాజుగౌడ్, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, పోషకులు పాల్గోన్నారు.

## దేశంలోనే ఆదర్శనీయంగా ఇందిరమ్మ ఇండ్లు

**– గ్రామ శాఖ అధ్యక్షులు కొండా సురేష్ హర్షం**



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 17/అక్షరం న్యూస్ :-**
దన్నసరి గ్రామంలో కొండేటి రామాంజ ఇటీవల ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కాగా దర్వాజా కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ శాఖ అధ్యక్షులు కొండా సురేష్ హాజరై వారికీ అభినందనలు తెలియజేస్తూ దేశంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఆదర్శమని,పేదవాడికి కూడు-గూడు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రాష్ట్ర%శీ% లో అన్నివిధాలుగా అన్ని రంగలో ముందుకు సాగుతుతుంది అంటే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి మండలే కారణమని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కూడు-గూడు కల్పించకుండా రాక్షస పాలనకు సాగించారాని తీవ్ర విమర్శించారు.అనంతరం కుటుంబ సభ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు కొండా సురేష్, మార్కెట్ డైరెక్టర్ యాదగిరి కిసన్మానం చేసారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంటల యాదగిరి,వేం అజిత్ రెడ్డి లింగాల సుమన్,కొండేటి దీపక్, పొదుపు గాంతి రామూర్తి,కొసని శ్రీనాథ్, కుటుంబ సభ్యులు తుదితరులు పాల్గొన్నారు.

# చేతగాని ఎమ్మెల్యే మురళి నాయక్ రాజీనామా చేయాలి

**ఎగ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసి నిర్లక్ష్యం వహిస్తున్న చేతగాని ఎమ్మెల్యే మురళి నాయక్ రాజీనామా చేయాలని ఎం.సి.పి.ఐ.(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు**



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 18/అక్షరం న్యూస్ :-**
గడ్డం నాగార్జున మాట్లాడుతూ కాట్రపల్లి ప్రజలు ఇతర అవసరాల కోసం మండల కేంద్రానికి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు రోడ్లు మొత్తం బురద మాయమయ్యే పరిస్థితి ఏర్పడింది ఎన్ని ప్రభుత్వాలు మారినా మా కాట్రపల్లి అభివృద్ధి మాత్రం జరగడం లేదు కాట్రపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న క్వారీ వల్ల అందులో నడిచే లారీలు కేసముద్రం ప్రధాన రహదారిపై తరచుగా నడవడం వల్ల రోడ్డు మొత్తం పాడైపోయింది పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు పక్క గ్రామంలోనే ప్రభుత్వ సలహాదారుడు అయినటువంటి వేం నరేందర్ రెడ్డి దృష్టి కూడా చాలాసార్లు తీసుకెళ్లడం జరిగింది.వారు కూడా నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వర్గ పోరుతో గ్రామాలలో అభివృద్ధి కు%శీ%టుపడిందని వారన్నారు ఇప్పటికైనా గ్రామాలను అభివృద్ధి చేసి కాట్రపల్లి కేసముద్రం రహదారిని తక్షణమే వేయాలని వారు ఎమ్మెల్యే ని కోరారు. లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరిక జారీ చేశారు.

# దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

**–మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 18 అక్షరం న్యూస్:**
బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తాజా మాజీ ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోనే మార్కెట్ చౌరస్తాలో సింగరేణి ఆర్జీ 3, ఏపీ ఏ ఏరియా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రఘునాథపల్లి మండలం,ఖిలా షాపూర్ గ్రామం లో ఆగస్టు 18,1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మ లకు జన్మిచండన్నారు.పాపన్న ఏలాంటి వారసత్వ నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా వెలుగొందాడు,మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడని,పూలే కంటే ముందే సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికై,బహుజన సామ్రాజ్య స్థాపనకు కృషి చేశాడు.బహుజనులు ఏకమై పోరాడితే రాజాధికారం వస్తుందని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.17వ శతాబ్దంలోనే సొంత సైన్యంతో దాడి చేసి దక్కన్ పీఠభూమిలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వీరుడు శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ గారికి జయంతి సందర్భంగా ఇవి మా మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో, ఆర్జి-3 అండ్ ఏపీఏ ఏరియా గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 29 నుంచి ఎస్ జి ఎఫ్ రామగుండం జోన్ సాయి క్రీడా పోటీలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
ఎస్ జి ఎఫ్ రామగుండం జోన్ స్థాయి క్రీడా పోటీలు ఈనెల 29,30తేదీలలో జరుపనున్నట్లు జోనల్ సెక్రెటరీ టి శోభారాణి తెలిపారు. ఇందులో భాగంగా బాల బాలికలకు కబడ్డీ కోకో వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ రెండు విభాగాలు అండర్ 14 అండర్ 17 వయసులవారిగా నిర్వహించినట్లు తెలిపారు మండల స్థాయిలో పాల్గొని ప్రతి క్రీడాకారుడు ఎలిజిబులిటీ ఫార్మ్ తప్పనిసరిగా తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ యొక్క సమావేశంలో రామగుండం జోన్ పరిధిలో గల వ్యాయామ ఉపాధ్యాయులుఉపాధ్యాయులు కే లక్ష్మణ్ ఏ విజయ్ కుమార్ సోమశేఖర్ జావిద్ మాధవి రమాదేవి చంద్రశేఖర్ వినోద్ విద్యాసాగర్ రాజమౌళి ధనలక్ష్మిమౌనిక నిర్మల తదితరులు పాల్గొన్నారు

## కృష్ణవేణి (మాంటిస్సోరి) హైస్కూల్ లో" షీ 'టీం అవగాహన కార్యక్రమం

**సామాజిక మాధ్యమాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.ఎస్సై లక్ష్మారెడ్డి.**






**హుస్నాబాద్/సిద్దిపేట ఆగష్టు 18(అక్షరం న్యూస్)**
హుస్నాబాద్ పట్టణంలోని కృష్ణవేణి మాంటిస్సోరి హై స్కూల్ లో షీ టీం అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, మన సంక్షిప్త సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని, అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్ లు స్వీకరించవద్దని, ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అలీ మహమ్మద్, షీ టీం బృందం స్వప్న, క్రిష్ణ ,డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్, పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చైతన్య నగర్ కాలనీలో మంచి నీళ్ల కోసం నిరసన.



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 18/అక్షరం న్యూస్**
/కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంచినీళ్లు నల్లాల కోసం నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు (రాజేష్) పాల్గొని మాట్లాడుతూ కాలనీలో మంచినీళ్ల నల్లాలు రాక వారం రోజులు గడుస్తుంది కనుక సంబంధిత అధికారులను ఎన్నిసార్లు అడిగినా స్పందించడం లేదు కాబట్టి బిందెల ద్వారా కాలనీలోని ఉన్న మహిళలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు స్పందించి మంచినీళ్ల నల్లాలను తక్షణమే వచ్చేలా చూడాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్ము,రమాదేవి,వళ్ళందాస్ మౌనిక,పెండల కళమ్మ.పోకలదివ్య,మట్టేపద్మ, వళ్ళందాస్, వల్లమ్మ,వలందాస్,ఎల్లమ్మ,వలందాస్ అమృత,పోకల సంగీత,తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కష్టకాలం లో 10వ తరగతి స్నేహితుల ఆర్థిక సహాయం



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 18/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రం గ్రామంలో ఈనెల 10వ తేదీన సుంకరబోయిన యాకన్న అనారోగ్య సమస్యతో స్వర్గస్థులు అయ్యారు,కావున ఈ కష్ట సమయం లో బాధితుడి యొక్క చిన్న తనయుడు సుంకరబోయిన శివాజీ యొక్క 10వ తరగతి క్లాస్మెంట్లు యాకన్న దశదిన కర్మ రోజునా వారి కుటుంబ సబ్యులకు 12000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో తోట కార్తీక్, సురేష్,యశ్వంత్,ఉమేష్ తధితరులు పాల్గోనడం జరిగింది.

## మిత్రుని కుటుంబానికి చేయూత

**స్నేహితుని తల్లికి రూ.15వేలు, క్వింటా బియ్యం అందజేత**



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 18/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన చీపురు భిక్షపతి ఇటీవల మృతి చెందడంతో ఆయన తల్లికి కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ 2003-04 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.15వేల నగదు, ఒక క్వింటా బియ్యం సోమవారం అందజేశారు. బాల్యమిత్రుడు మృతిచెందడంతో స్నేహితులంతా స్పందించి వృద్ధురాలైన ఆ తల్లికి సహాయాన్ని అందించారు. కొడుకు చనిపోయిన బాధలో ఉన్న ఆ తల్లికి బాల్య మిత్రులంతా ఓదార్పును ఇవ్వడమే కాకుండా మనోధైర్యాన్ని కల్పించారు. స్నేహితున్ని గుర్తుంచుకొని సహాయాన్ని అందివ్వడం పట్ల ఆ బ్యాచ్ విద్యార్థులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఆ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజావాణిలో కలెక్టర్ ఎదుట

# యువకుడు ఆత్మ హత్య యత్నం

**....తండ్రి మృతి తర్వాత వారసత్వ ఉద్యోగం కోసం యువకుడి పోరాటం**

**.... పట్టించుకోకపోవడంతో ఆవేదన**





**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 18 అక్షరం న్యూస్**

పెద్దపల్లి కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో విషాద ఘటన చోటు చేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బండి సతీష్ కలెక్టర్ ఎదుటే గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.సమాచారం ప్రకారం, సతీష్ తండ్రి బండి మధుమయ్య గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత 25 ఏళ్లుగా పార్ట్‌టైమ్ స్వీపర్‌గా పనిచేశారు. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం జెండా అవతరింపజేస్తున్న సమయంలో ఆయనను విషపురుగు కుట్టింది. దీంతో ఆయనను కరీంనగర్, వరంగల్ ఆసుపత్రికి తరలించగా, జనవరి 29న చికిత్స పొందుతూ మృతి చెందారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పోస్టుమార్టం రిపోర్ట్‌లో కూడా విషపురుగు కాటు వల్లే మరణం సంభవించిందని వైద్యులు నిర్ధారించారు.తండ్రి మృతితో పేద చాకలి కుటుంబం దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయింది. కుటుంబానికి ఉద్యోగం, సొంత ఇల్లు కల్పించాలని సతీష్ ప్రజావాణికి హాజరై కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడాకి వచ్చాడు. అయితే, తన మనవి వెంటనే పరిష్కారం కానందున ఆవేదనతో కలెక్టర్ ఎదుటే గడ్డి మందు తాగి పడిపోయాడు.అక్కడే కలెక్టరేట్‌లో ఉన్న అధికారులు అప్రమత్తమై అతడిని వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో కలెక్టరేట్ వాతావరణం కొద్దిసేపు ఉద్రిక్తంగా మారింది. నిరుపేద కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం ఉద్యోగం, ఇల్లు కల్పించి న్యాయం చేయాలని గ్రామస్తులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 18 అక్షరం న్యూస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన స్వరూప భారీ వర్షాలకు తన ఇండ్లు కూలిపోయిందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు పెద్దపల్లి మండలం రాఘవ పూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ పెద్ద బొంకూరు గ్రామంలో సర్వే నెంబర్ 534 లో 6 ఎకరాల భూమి ఎల్.ఆర్.ఎస్ అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా ఓపెన్ ప్లాట్లు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గోనెల రవి, ఎన్.లక్ష్మీ, ఓదెలు , రాజమల్లు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి 59వ సర్వే నెంబర్ లో భూమి గత 40 సంవత్సరాలుగా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నారని, ఆ భూమి ప్రస్తుతం తన కబ్జాలో ఉందని, తనకు ఎటువంటి పట్టా లేదని మోకా పై సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యాంత్రల పంపిణీ

**.... జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్**

**ఆసక్తి గల వారు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి ను సంప్రదించాలి**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 18 అక్షరం న్యూస్**

ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల పంపిణీ కు శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద స్ప్రేయర్స్ (హ్యాండ్, బ్యాటరీ పవర్) , రోటావేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి 50 శాతం రైతుపై పంపిణీ చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద లబ్ధి కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆపరేటర్లు పేర్కొన్నారు.

## రైతులకు అందుబాటులో సబ్సిడీ యంత్రాలు

**...కాంతాలా పెద్దపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి అలివేణి**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 18 అక్షరం న్యూస్**

ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల సరఫరా, పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కాంతాలా అలివేణి తెలిపారు. పెద్దపెల్లి మండలానికి గాను బ్యాటరీ స్పియర్స్ అందుబాటులో ఉన్నవి మొత్తం – 230, అందులో జనరల్ కేటగిరి లో – (210) ఎస్సీ కేటగిరిలో –40, ఎస్ టి కేటగిరీలో – 7, మరియు పవర్ ఆపరేటర్ స్పియర్స్ మొత్తం – (49) జనరల్ కేటగిరి – 40, ఎస్సీ కేటగిరి – 8, ఎస్సీ కేటగిరి – 1, రోటోవేటర్స్ మొత్తం – (14) జనరల్ కేటగిరి – 10, ఎస్సీ కేటగిరి – 2, ఎస్సీ క్యాటగిరి – 2, సీడ్ కం ఫార్టీ గ్రిల్ మొత్తం – (3) జనరల్ కేటగిరి – 2, ఎస్సీ కేటగిరి –1, ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివేటర్లు, ఎంబి క్లౌ మొదలగునవి) మొత్తం– (14) జనరల్ కేటగిరి –11, ఎస్సీ కేటగిరి–2, ఎస్సీ కేటగిరి–2, బండు ఫార్మర్ మొత్తం–(3) జననరల్ కేటగిరి – 2, ఎస్సీ కేటగిరి– 1, పవర్ విడర్ మొత్తం– (2) జనరల్ కేటగిరి –1, ఎస్సీ కేటగిరి – 1, బ్రష్ కట్టర్ మొత్తం (4) జనరల్ కేటగిరి – 2, ఎస్సీ కేటగిరి – 1, ఎస్సీ కేటగిరి – 1 ఇట్టి వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు పెద్దపెల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరనీ ఆమె కోరారు.

# యూరియా కొరతపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి సంజీవ్ నోరు మెదపరేం...?

**.... రైతుల ఇబ్బందులు వారికి కనిపించడం లేదా**

**... ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ధ్వజం**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 18 అక్షరం న్యూస్**

హైదరాబాద్ లోని అసెంబ్లీ సి.ఎల్. పి మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపాతి రెడ్డితో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ నిత్యం రాజకీయాల గురించి మాట్లాడే కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు బిజెపి కేంద్రమంత్రులు మిగతా బిజెపి ఎంపీలు తెలంగాణ కు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం చెందారు.ఇప్పటి వరకు రెండు లక్షల 69 వేల మెట్రిక్ టన్ను లోటు ఈరోజు వరకు తెలంగాణ రాష్ట్రానికి యూరియా ఉన్నది అంటే దానికి కారణం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం.ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఎనిమిది లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరపర చేయవలసి ఉండగా ఇప్పటివరకు స్వదేశీ యూరియా నాలుగు లక్షల 34 వేల టన్నులు, దిగుమతి యూరియా మూడు లక్షల 96 మెట్రిక్ టన్నులు కాగా స్వదేశీ యూరియాలో 327 వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈరోజు వరకు సరఫరా అయింది అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ లో 145 పని దినాల్లో కేవలం 78 రోజుల్లో ఉత్పత్తి జరగకపోవడంతోనే రాష్ట్రానికి తరపున కావాల్సిన యూరియా ఈరోజు వరకు కూడా సరఫరా కాలేదన్నారు. బయట నుండి రావలసిన యూరియా ఏదైతే ఉన్నాదో యూరియా రావడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సహకారం రాష్ట్రానికి ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రులు కాంగ్రెస్ పార్టీ ఎనిమిది మంది ఎంపీలు కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిసి రాష్ట్రంలో యూరియా కొడతా రాబోతుందని మీరు ఇప్పటివరకు దిగుమతి చేయవలసిన యూరియా ఇంకా దిగుమతి చేయలేకపోయారని తక్షణమే దిగుమతి చేయాలని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు మాసాల కిందనే జేపీ నడ్డా గారిని కలిసి విన్నవించిన కూడా కేంద్రం ఇప్పటివరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఇక్కడి యూరియాను ఒక పద్ధతి ప్రకారం గా రాష్ట్రంలో ట్రాన్స్పోర్ట్ పెట్టి ఎక్కడ పక్కదారి పట్టకుండా ఏ రైతులకు కూడా ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ ఏదో రకంగా కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తుంది...

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు –18 అక్షరం న్యూస్,**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఘన నివాళులు అర్పించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తోలి కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర, ముఖ్య అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని ఆయన పాలించారని, ప్రతి వర్గాన్ని తన పాలనలో కలుపుకొని వెళ్లారని అన్నారు.ఔరంగ జేబ్ ప్రపంచంలో మంచి కీర్తి సంపాదిస్తున్న సమయంలో ఒక సామాన్య వ్యక్తి నుంచి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పరిపాలన చేసే స్థాయికి పాపన్న గౌడ్ ఎదిగారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ్, మాజీ ఎం పి పి గోపగాని సారయ్య గౌడ్, గౌడ సంఘాల నాయకులు బాలసాని వెంకటేశం గౌడ్, జాగిరి అంజి గౌడ్, పడాల సతీష్ గౌడ్, మూల మల్లేశం గౌడ్,బొబ్బిలి రాజమౌళి గౌడ్, కొండ సుజాత గౌడ్, బీసీ నాయకులు తాడూ రి శ్రీమాన్, నరేంద్ర, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**– సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 18 అక్షరం న్యూస్:**

ఈ నెల 22వ తేదీన వేతనాల పెంపుదలకై ఛలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపు పిలుపునిచ్చారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా సోమవారం ఓసీపీ –1 స్ అండ్ డి బేస్ వర్క్ షాప్ సెక్షన్ లలో జేఏసీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ జేఏసీ నాయకులు టి యు సి ఐ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి రాజేందర్ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ లు హాజరై మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పట్టించుకోలేదు విస్మరించాయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోకుండా నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నాయి అని జేఏసీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గత బిఆర్ ఎస్ ప్రభుత్వంను సింగరేణి యాజమాన్యం ను విమర్శించారు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని 22జీవో ను గెజిట్ చేసి అమలు చెయ్యాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేసారు ఈ నెల 22 వ తేదీన జరిగే ప్రజా భవన్ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగయ్య శ్రీనివాస్ సంపత్ రమేష్ ప్రసాద్ ఇమామ్ పర్వతాలు శ్రీధర్ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

### ఆత్మగౌరవ పోరాటయోధుడు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**– మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 18 అక్షరం న్యూస్:**

స్వతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టిన ఆత్మగౌరవ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరామరెడ్డి అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో రామగిరి మండల గౌడ సంఘం అధ్యక్షులు మల్యాల మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్(375 వ) జయంతి ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణలో స్వాతంత్ర్య ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వీరులలో ఒకరు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పాపన్న నిజాముల దౌర్జన్యానికి, దోపిడీకి వ్యతిరేకంగా గర్జించిన సాహసవీరుడు. ఆయన గౌడ్ సంఘానికి చెందిన వారు అయినా, అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడారు. ఆయన లక్ష్యం %–% దోపిడీ, అన్యాయం, జమీందారీ వ్యవస్థను కూల్చి సామాన్య ప్రజలకు న్యాయం చేయడమే,అప్పటి పరిస్థితుల్లో నిజాం సైన్యం, దొరల అణచివేత ఎంత దారుణంగా ఉన్నా, పాపన్న గారు భయపడలేదు. ఆయన సాధారణ ప్రజలను సమీకరించి వీరోచిత పోరాటాలు చేశారు. ఆయన్ను "సర్దార్" అని పిలవడానికి కారణమే ఆయన చూపిన ధైర్యం, నాయకత్వం.మన తెలంగాణ చరిత్రలో ఇలాంటి వీరుల త్యాగాలు, పోరాటాలు ఉన్నందువల్లే మనకు స్వేచ్ఛ వచ్చింది. పాపన్న పేరు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తుంది.మనమందరం వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమలో డివిజన్ సహాయ కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ గౌడ్ ,కల్వచర్ల గౌడ సంఘం ప్రెసిడెంట్ కాట రాజేందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ముత్యం సతీష్ గౌడ్,మండల కార్యదర్శి పోలంపల్లి మల్లయ్య గౌడ్ గౌడ, సంఘం సభ్యులు నాలం రవి గౌడ్ ,వేగోలపు అరవింద్ గౌడ్ ,గొట్టముక్కల మల్లేష్,పూరేళ్ళ అనిల్ గౌడ్,బోనగొని శీను ,కాట శంకర్ గౌడ్ ,పడాల శ్రీను,బూరుగు రమేష్,మెడగొని వెంకటేష్,పడాల మొగిలి,వేగోలపు లచ్చన్న,ముత్యం రాజయ్య మరియు వివిధ కుల సంఘాల నాయకులు మాజీ ఎంపిటిసి కొట్టే సందీప్, మొల్మురి శ్రీనివాస్, కాపరబోయిన భాస్కర్, ఆసం తిరుపతి ,జనగాం రవి ,శ్రీధర్,సైండ్ల సత్యనారాయణ,జాపత్ శేఖర్,బొంకురి పోశం ,సైండ్ల తిరుపతిపాల్గొన్నారు.



# ప్లాట్‌ఫామ్ టికెట్ ఎందుకు తీసుకోవాలి

ఇండియాలో రైళ్లలో వెళ్లే సంఖ్య ఎక్కువే. సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే వారు రైళ్లను ఎంచుకుంటారు. ప్రతీ రోజు కోట్లాది మంది ప్రజలు రైళ్లలో ప్రయాణం చేస్తుంటారు. సాధారణంగా ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా.. మరికొందరు వారిని సాగనంపేందుకు స్టేషన్లకు వెళ్తుంటారు. అయితే రైల్లో ప్రయాణం చేయని వ్యక్తులు తప్పనిసరిగా ఫ్లాట్ ఫామ్ టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇది దశాబ్దాల నుంచి ఉంటున్న నిబంధన. ప్రస్తుతం రైల్వే స్టేషన్లలో ఫ్లాట్ ఫాం టికెట్ ధర రూ.10. ఈ టికెట్‌ను తీసుకుంటే దాదాపు రెండు గంటల పాటు రైల్వే స్టేషన్‌లలో ఉండొచ్చు. ఇంతకీ ఫ్లాట్ ఫాం టికెట్ కచ్చితం ఎందుకు.. ఒకవేళ ఈ టికెట్‌ను తీసుకోకపోతే ఏం జరుగుతుంది. ఫ్లాట్ ఫామ్ టికెట్ వెనక అసలు ఉద్దేశం ఏంటో ఇప్పుడు చూద్దాం.

ఫ్లాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశం.. ఫ్లాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశం రైల్వే స్టేషన్‌లో రద్దీని తగ్గించడమే. రైళ్లల్లో ప్రయాణం చేయని వ్యక్తులు వారి బంధువులను సాగనంపేందుకు స్టేషన్లకు వస్తుంటారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్లలో రద్దీ అధికంగా ఉంటుంది. రద్దీని నివారించడానికే ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. 1950 నుంచి ఈ విధానం అమలులో ఉంది. రద్దీని నియంత్రించడానికి, భద్రతను పెంపొందించడానికే ఈ విధానాన్ని రూపొందించారు. న్యూఢిల్లీ, హౌరా, చెన్నై సెంట్రల్ వంటి పెద్ద స్టేషన్‌లలో రోజుకు లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. వీరిని సాగనంపేందుకు చాలా మంది వస్తుంటారు. ఈ క్రమంలో ఫ్లామ్‌ఫామ్‌ను టికెట్‌ను కచ్చితం చేశారు. ఈ టికెట్ లేకుండా ప్రవేశిస్తే రద్దీ అధికమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ టికెట్ తీసుకున్న వారి వివరాలు రికార్డు అవుతాయని.. అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంలో సహాయపడుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

టికెట్ తీసుకోకపోతే జరిగే పరిణామాలు..ఫ్లాట్‌ఫామ్ టికెట్ లేకుండా రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశిస్తే జరిమానా తప్పదు. భారత రైల్వే చట్టం 1989, సెక్షన్ 55 ప్రకారం ఫ్లాట్ ఫామ్ టికెట్ లేకుండా ప్రవేశం నిషేధం. ఫ్లాట్‌ఫామ్ టికెట్ లేని వారు టికెట్ చెకింగ్ సిబ్బందికి చిక్కితే..రూ.250 నుంచి రూ.500 వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. జరిమానాను చెల్లించని పక్షంలో చట్టమైన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది. లేదా స్టేషన్ నుంచి బయటకు పంపించేస్తారు. అంతే కాకుండా టికెట్ లేని వ్యక్తులను అనుమానాస్పదంగా భావించి వారిని విచారించే అవకాశమూ ఉంటుంది. అయితే కొన్ని రైల్వేస్టేషన్‌లలో టికెట్ కౌంటర్లు లేక, ఆన్‌లైన్ టికెట్ సౌలభ్యం సరిగా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి.

ఈ టికెట్ నుంచి మినాహాయింపు ఎవరికంటే..ఫ్లాట్‌ఫామ్ టికెట్ విషయంలో పలువురికి మినహాయింపులు కూడా ఉన్నాయి. వికలాంగులు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన వారు ఆర్‌పీఎఫ్ అనుమతితో ఫ్లాట్‌ఫామ్ పైకి వెళ్లే వెసులుబాటు ఉంటుంది. కరోనా సమయంలో (2020-2022) రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్ విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేశారు. కరోనా అనంతరం ఫ్లాట్ ఫామ్ టికెట్ యధావిధిగా ప్రారంభమయ్యాయి. యూటీఎస్ యాప్ ద్వారా కూడా ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను కొనుక్కునే వెసులుబాటును కల్పించింది రైల్వే శాఖ.

ప్రజలు ఏమంటున్నారు.ాగా.. ఫ్లాట్‌ఫామ్ టికెట్‌కు సంబంధించి ప్రజల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్‌లు ఉపయోగపడతాయని.. కానీ చిన్న స్టేషన్‌లలో ఈ టికెట్ అవసరం లేదని కొందరు చెబుతుండగా... టికెట్ కౌంటర్ల వద్ద క్యూలు, ఆన్‌లైన్ సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు మరికొందరు చెబుతున్నారు.ఫ్లాట్‌ఫామ్ టికెట్ అనేది రైల్వేస్టేషన్‌లో రద్దీని, భద్రతా పరమైన సమస్యలను నియంత్రించేందుకు రూపొందిన విధానం. ఈ టికెట్‌ను తీసుకోకపోతే జరిమానా తప్పదు. అలాగే ఈ విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆన్‌లైన్ సౌకర్యాన్ని మెరుపరిస్తే ప్రజలకు ఇబ్బందులు అవకాశం ఉంటుంది. ఈ టికెట్ విధానం ద్వారా రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని, భద్రతను కాపాడుతూనే ప్రయాణికుల సౌలభ్యాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సి అవసరం ఉంది.

# బిజినెస్




## బ్యాడ్ న్యూస్

బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపేణా డబ్బు పొదుపు చేసిన వారికి బ్యాడ్ న్యూస్ చెబుతున్నాయి దేశ వాణిజ్య బ్యాంకులు. ఇప్పటికే సవరించిన వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చేశాయి.ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇచ్చే వడ్డీని ఇప్పుడు బ్యాంకులు తగ్గిస్తున్నాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకులు సదరు వడ్డీ రేట్లను సవరించాయి. సవరించిన రేట్లు అమల్లోకి వచ్చేశాయి కూడా. ప్రైవేటు రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ తగ్గించిన వడ్డీ రేట్లను ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి తీసుకురాగా, ప్రభుత్వరంగ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమృత్ కలశ్ పేరిట అందిస్తున్న స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌ను మార్చి 31తో నిలిపివేసి చేతులు దులుపుకుంది. 2023 ఏప్రిల్ నుంచి 400 రోజుల కాలపరిమితితో ఈ డిపాజిట్ స్కీమ్‌ను ఎస్బీఐ అందించేది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ సమావేశం 2025 ఏప్రిల్ 7-9 తేదీల్లో జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో రెపో రేటు మరికొంత తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, మూడు ప్రముఖ బ్యాంకులు హెచ్‌డీఎఫ్‌సీ, యెస్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించాయి. ఏప్రిల్ 3, 2025 నాటికి, ఈ బ్యాంకులు కొన్ని నిర్దిష్ట గడువులపై వడ్డీ రేట్లను 25 నుంచి 50 బేసిస్ పాయింట్ల వరకు (1 బేసిస్ పాయింట్ = 0.01 శాతం) తగ్గించినట్లు ప్రకటించాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రెండు ఎంపిక చేసిన కాలవ్యవధుల డపాజిట్లపై ఎఫ్‌డీ రేట్లను తగ్గించింది. 35 నెలల కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డీపై 35 బేసిస్ పాయింట్లు, 55 నెలల ఎఫ్‌డీపై 40 బేసిస్ పాయింట్లు మేర కోత పెట్టింది. ఇకపై ఈ రెండు కాల వ్యవధులపై రూ.3 కోట్ల లోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్ఠంగా 7 శాతం మాత్రమే వడ్డీ లభించనుంది. సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అదనం. 21 నెలల కాలవ్యవధిపై మాత్రం అత్యధికంగా 7.25 శాతం వడ్డీని అందిస్తోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పీఎం మోదీ ఏడాదిలో 300 రోజులు తినే మఖానా స్పెషల్



ఎండాకాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు ఆహారం, పానీయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. అలాగే ఈ పదార్థాన్ని కూడా రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదని కొద్ది మందికే తెలుసు. అదే సూపర్ ఫుడ్ అని పిలిచే మఖానా. వీటినే తామరగింజలు అని కూడా అంటారు. సాధారణంగా అందరూ మఖానాను అల్పాహారంగానే తీసుకుంటారు. ఇలా చిరుతిండిగా తినే బదులు వేసవి కాలంలో మఖానా రైతా తిని చూడండి. ఎండలకు నీరసించిపోకుండా ఎంత ఉత్సాహంగా ఉంటారో మీకే తెలుస్తుంది. ప్రధాని మోదీ కూడా ఈ రెసిపీని ఏడాదిలో 300 రోజులు తినడం వల్లే ఆరోగ్యంగా ఉండగలుగుతున్నానని అంటున్నారు. మరి, ఆలస్యమెందుకు. పెరుగుతో తయారు చేసే మఖానా రైతా తయారీ విధానం, ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందామా..

కావాలసిన పదార్థాలు:
పెరుగు- 2 కప్పులు
మఖానా- ఒక కప్పు
జీలకర్ర పొడి- తగినంత
ఉప్పు- తగినంత
కారం- 2 టేబుల్ స్పూన్లు

తయారీ విధానం:మఖానా రైతా చేయడానికి ముందుగా ఒక గిన్నెలో పెరుగు తీసుకోండి. అందులో మఖానా వేసి, జీలకర్ర పొడి, రుచికి తగిన ఉప్పు, కారం వేసి బాగా కలపండి. ఇప్పుడు పైన సన్నగా తరిగిన కొత్తిమీర వేయండి. అంతే.. ఎంతో రుచికరమైన, పోషకాలున్న మఖానా రైతా తయారైపోతుంది. దీనిని వేసవిలో తరచూ తింటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరంలో వేడి తగ్గించి చల్లబరుస్తుంది.

మఖానా ఆరోగ్య ప్రయోజనాలు:కడుపు ఆరోగ్యంపెరుగులో కడుపు ఆరోగ్యానికి మేలు చేసే ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. దీన్ని రోజూ క్రమం తప్పకుండా వినియోగిస్తే జీర్ణక్రియ ప్రక్రియ సులభతరం చేస్తుంది. ఇక మఖానాలోని ఫైబర్ కూడా కడుపు సమస్యలను తగ్గిస్తుంది. వేసవి కాలంలో ఈ రెండు పదార్థాలు కలిపిన రైతాను తీసుకోవడం వల్ల అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోతాయి.

శక్తి- వేసవిలో ఎండలు శరీరంలోని శక్తిని చాలా వేగంగా హరించివేస్తాయి. చెమట రూపంలో శరీరంలోని నీరంతా బయటికి వచ్చేస్తుంది. త్వరగా డీహైడ్రేట్ అయిపోతారు. అందుకే పెరుగు, మఖానా కలిపిన రైతా తింటే తక్షణమే ఎనర్జీ వస్తుంది. మఖానాలో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. పెరుగులోని కాల్షియం, ప్రోటీన్ వంటి పోషకాలు మఖానాతో కలిపి తిన్నప్పుడు మరింత ప్రభావంతంగా పనిచేస్తాయి. శరీరానికి వెంటనే శక్తినివ్వడంతో పాటు ఎముకలను బలంగా చేస్తాయి.

హైడ్రేషన్- వేసవిలో శరీరంలో నీరు ఎక్కువగా తీసుకోవాల్సి వస్తుంది. దాహం వేసిన ప్రతిసారీ నీళ్లు లేదా కూల్ డ్రింక్స్ బదులుగా పెరుగు తీసుకుంటే కడుపు చల్లగా ఉంటుంది. శరీరం డీహైడ్రేట్ కాదు.

కొలెస్ట్రాల్- ఈ రోజుల్లో చాలా మంది కొలెస్ట్రాల్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అది తగ్గించుకోలేక నానా తంటాలు పడుతుంటారు. కొలెస్ట్రాల్ తగ్గించుకోకపోతే ఇతర వ్యాధులు చుట్టుముట్టే అవకాశం ఉంది. అందుకే ఈ సమస్యకు పరిష్కారంగా మఖానా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్‌ను సులభంగా తగ్గించుకోవచ్చు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

మఖానాలో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇందులోని తక్కువ ప్రొటీన్, సోడియం బీపీ నియంత్రించేందుకు సహాయపడుతుంది. తద్వారా గుండెపోటు సమస్యలు రాకుండా నివారించవచ్చు. ఇందులో గ్లైసెమిక్ స్థాయి కూడా తక్కువే కాబట్టి డయాబెటిస్ పేషెంట్లకు మరీ మంచిది. ఇందులోని సహజ ఆస్ట్రిజెంట్ లక్షణాలు కిడ్నీల పనితీరును మెరుగుపరుస్తాయి. అలాగే ఎముకలను దృఢంగా చేస్తాయి. కాబట్టి, ఈ అల్పాహారాన్ని మీరు కూడా ఇప్పటినుంచి రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం మర్చిపోవద్దు.

## వంకాయ కూర అంటే ఇష్టమా.. ముందుగా ఇది తెలుసుకోండి..



వంకాయ కూర.. పేరు వింటేనే చాలా మందికి నోరూరుతుంది. వంకాయతో చేసే వివిధ రకాల కూరలను భోజనప్రియులు ఎంతో ఇష్టంగా భుజిస్తారు. వంకాయ కూర మీద ఎన్నో సామెతలు కూడా ఉన్నాయి. అంత ఫేమస్ మరి వంకాయ. అంతేకాదండోయ్.. వంకాయ టేస్ట్ పరంగానే కాదు.. ఆరోగ్యపరంగానూ భేష్ అని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అయితే, ఇక్కడో చిన్న కండీషన్ అప్లై కూడా చేస్తున్నారు. వంకాయ ఇష్టంగా తినేవారు ఇది తప్పకుండా తెలుసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అవును, వంకాయతో ఆరోగ్య ప్రయోజనాలతో పాటు.. అనారోగ్య సమస్యలు కూడా ఉన్నాయి. వాటి విషయంలోనే కాస్త జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వంకాయ కూరతో అన్నం తిన్న తరువాత కొన్ని పదార్థాలు తీసుకోవద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు. పొరపాటున వాటిని తీసుకుంటే.. దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. మరి వంకాయ తిన్న తరువాత వేటిని తీసుకోవద్దో ఈ కథనంలో తెలుసుకుందాం..

వంకాయతో పాటు వీటిని అస్సలు తీసుకోవద్దు..వంకాయ కూరతో ఆహారం తిన్న తరువాత పొరపాటు కూడా పాలు తీసుకోకూడదని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. వంకాయను పాలను వెంటవెంటనే తీసుకోవడంతో వలన జీర్ణ సంబంధిత సమస్యలు ఏర్పడుతాయట. వాస్తవానికి పాలు జీర్ణం కావడానికి కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అప్పటికే మనం తిన్న వంకాయలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇటు ఫైబర్ కంటెట్.. అటు పాలను ఒకేసారి తీసుకోవడం వలన ఈ రెండూ జీర్ణమవడానికి ఇబ్బందిగా ఉంటుంది. ఫలితంగా మలబద్దకం, కడుపు నొప్పి వచ్చే ప్రమాదాలు ఉన్నాయి. వీటితో పాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది.బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు పాలు తీసుకోవచ్చు. అప్పుడు పెద్దగా సమస్య ఉండదు. కానీ, అన్నం, వంకాయ కూర, పచ్చడి, పప్పుతో కూడిన భారీ భోజనం చేసిన తరువాత పాలు తీసుకోకూడదు. ఈ సమయంలో పాలు తాగితే జీర్ణ సమస్యలు వస్తాయి. పాలలో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. అది జీర్ణం కావడానికి సమయం పడుతుంది. ఇక చాలా మంది వంకాయ కూరతో అన్నం తిన్న తర్వాత పెరుగు తింటుంటారు. ఇలా చేయడం కూడా సరైనది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి రెండు కూడా వ్యతిరేక స్వభావాలను కలిగి ఉంటాయి. పెరుగు చల్లటి స్వభావం కలిగి ఉంటుంది. వంకాయ వేడి స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఫలితంగా జీర్ణ సమస్యలు అధికమవుతాయి.

టీ, కాఫీ కూడా..చాలా మంది టిఫిన్ లేదా భోజనం చేసిన తర్వాత కాఫీ లేదా టీ తాగుతారు. ఇది కూడా ఆరోగ్యానికి హానీ తలపెడుతుంది. ఇక వంకాయతో చేసిన ఆహారం తిన్న తరువాత కాఫీ గానీ, టీ గానీ తాగితే తీవ్ర అనారోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. టీ టానిన్ రిచ్ డ్రింక్. వంకాయతో అన్నం తిన్న తరువాత టీ తాగడం వల్ల శరీరం పోషకాలను గ్రహించలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అందకుండా పోతాయి. అందుకే.. వంకాయ తిన్న తరువాత టీ, కాఫీ అస్సలు తాగకండి.

మాంసం, వంకాయ..చాలా మంది వంకాయతో మాంసం కలిపి వండుతారు. కానీ, అలా చేయొద్దని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు ఆహారాలు కలిపి తినడం వల్ల జీర్ణ సమస్యలు ఎక్కువ అవుతాయి. కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు అధికమవుతాయి. అందుకు ఈ ఫుడ్ కాంబినేషన్‌కు ఎంత దూరంగా ఉంటే అంత ఉత్తమం అని చెబుతున్నారు. ఇక ముఖ్యంగా రక్తహీనత సమస్యతో బాధపడేవారు వంకాయలు తినకూడదని చెబుతున్నారు. వంకాయ తింటే శరీరంలో రక్తం ఏర్పడే ప్రక్రియను ప్రభావితం చేస్తుందట. అందుకే.. రక్తహీనత సమస్యతో బాధపడేవారు వంకాయను తినొద్దని సూచిస్తున్నారు.

# దశలవారీగా క్వార్టర్స్ మరమ్మతులు చేపడుతున్నాం

- అనుమతిలేని అక్రమ కట్టడాల వల్ల డ్రైనేజీ, శానిటరీ, త్రాగునీటి వ్యవస్థలు విచ్ఛిన్నమవుతున్నాయి
- అనుమతి లేని కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించాలి
- ఆర్జి-3 జియం సుధాకర్ రావు

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 18 అక్షరం న్యూస్:

సెంటినరీ కాలనీ నందుగల సింగరేణి క్వార్టర్స్ ను దశలవారీగా మరమ్మతులు చేపడుతున్నామని రామగుండం-3 ఏరియా నరేంద్ర సుధాకరరావు పేర్కొన్నారు. సెంటినరీ కాలనీ నందు గల క్వార్టర్స్ పై కప్పులు, శానిటరీ, డ్రైనేజీలు, డోర్లు, ఇతర సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే మరమ్మతులు చేపడుతున్నామన్నారు. క్వార్టర్స్ వెనుక భాగంలో ఉన్న కాలువలు, నీటి సరఫరా, శానిటరీ లైన్ల పై అనుమతిలేని అక్రమ కట్టడాల వల్ల డ్రైనేజీ, శానిటరీ, త్రాగునీటి వ్యవస్థలు విచ్ఛిన్నమయ్యాయని, వాటిని శుభ్రం చేయుట, మరమ్మత్తులను చేయుటలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాగే ఇంటి ముందు కాలువలు మూసివేసి, ఫ్లోరింగ్ చేయడం వల్ల కూడా కాలువలు శుభ్రం చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కార్మికులు, కార్మిక సంఘ నాయకులు అనుమతిలేని కట్టడాలను స్వచ్ఛందంగా తొలగిస్తే మరమ్మత్తులను త్వరితగతిన చేపడతామన్నారు. ఎస్టి టు క్వార్టర్స్ ఇంటి పైకప్పుల డిజైన్, వాటర్ ట్యాంకుల భారాన్ని తీసుకోలేవు. పైకప్పు పై వాటర్ ట్యాంకులు పెట్టడం వల్ల మరియు వాటి పొంగిపొర్లిన (ఓవరఫ్లో) నీటి వల్ల ఇటీవల ఒక క్వార్టర్లో సన్ షేడ్ కూలిందని తెలిపారు. పరిస్థితి విషమించకముందే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మరమ్మత్తులు చేపడతామన్నారు. మరుగుదొడ్లలో డైపర్స్, శానిటరీ ప్యాడ్స్, పాలతీన్ కవర్లు వేయడం వల్ల శానిటరీ వ్యవస్థ లో ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. ఇంటిలోని చెత్తను ఇంటి వెనుకభాగంలో పడవేయడం వల్ల పందుల బెడద ఉత్పన్నమవుతుందన్నారు. చెత్తను ఇంటి వెనుకభాగంలో పడవేయకుండా చెత్త డబ్బా లో సేకరించి, ఇంటి ముందుకు వచ్చే సివిక్ రిక్షా లో వేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరా విషయంలో చేపట్టిన చర్యల వల్ల గతం తో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి మెరుగ్గా ఉందని, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామన్నారు. నిర్మాణాత్మక సమావేశాలలో యూనియన్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు, కొన్ని క్వార్టర్లకు కలర్స్ వేసే పనులు చేపట్టామని, మరికొన్ని క్వార్టర్స్ కు టెండర్ ప్రక్రియ జరుగుతోందని, త్వరలోనే మిగతా వాటికి కూడా దశల వారీగా కలర్స్ వేయించడం జరుగుతుందని తెలిపారు. మరమ్మత్తులు చేపట్టేటప్పుడు కాలనీవాసులు సివిల్ డిపార్టుమెంటు కు సహకరించగలరని కోరారు. మన పరిసరాలను, మన కాలనీ ను పరిశుభ్రంగా ఉంచడానికి, సెంటినరీ కాలనీ ను సింగరేణిలో ఆదర్శ కాలనీ గా తీర్చిదిద్దడం కొరకు ప్రతిఒక్కరు తోడ్పాటునివ్వాలని ఆకాంక్షించారు.



# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు.**

హుస్నాబాద్/సిద్దిపేట ఆగస్టు 18(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహావీరుడి చిత్రానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ తెలంగాణాలో మ్నొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %-%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు. ఆ మహావీరుడిని స్ఫూర్తిగా తీసుకొని, బహుజనులు అంత ఐక్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, లకవత్ శారద, ఇల్లందుల తిరుపతి, బూత్ అధ్యక్షులు బోనగిరి రాజేష్, వరికోలు నాగరాజు, పేరాల శ్రీనివాస్, నాయకులు వొద్దుల అశోక్, పచ్చిమట్ల శ్రీనివాస్, వేముల మధు, నాయకులు పాల్గొన్నారు.



# ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత షుగర్ వైద్య శిబిరం ప్రజల సద్వినియోగం చేసుకోండి

**ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్క దేవేందర్ రెడ్డి.**

కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 18/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత షుగర్ వైద్య శిబిరాన్ని బుధవారం రోజున (20-08-2025) ఏర్పాటు చేస్తున్నట్లు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్క దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం, మండల పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి వైద్య సదుపాయాలైన దూర ప్రాంతాలకు వెళ్లకుండా తక్కువ ఖర్చుతో అన్ని వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ యొక్క సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.

## ఆర్ఎఫ్సీఎల్ షట్‌డౌన్ చేయడం దారుణం మాజీ మంత్రి కొప్పుల

పెద్దపల్లి టౌన్ ఆగష్టు 18 అక్షరం న్యూస్

రాష్ట్రంలో యూరియా కొరత ఉందని సరిపడా యూరియా సప్లై చేయడం లేదని రైతన్నలు ఆగ్రహం గా ఉంటే మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందండని పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఆర్ఎఫ్సీఎల్ షట్‌డౌన్ యూరియా కొరతతో రైతులు అల్లాడుతుంటే ఫ్యాక్టరీ షట్‌డౌన్ చేయడం ఏంటి అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు గతంలో కూడా రకరకాల కారణాలు తో ఆర్ఎఫ్సీఎల్ షట్‌డౌన్ చేసారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు ఒక్కో రైతుకు ఒక్క బస్తా యూరియా ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది యూరియా కోసం రైతు కుటుంబాలు వేచి చూడాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని అన్నారు రైతులకు యూరియా పెంచాలని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మీన వేషాలు లెక్కిస్తుందని ఆరోపించారు అసలే దేశంలో యూరియా కొరత వేధిస్తున్న క్రమంలో తెలంగాణతో పాటు ఆరు రాష్ట్రాల్లో యూరియా సరఫరా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్ఎఫ్సీఎల్ ఫ్యాక్టరీ మూతపడితే రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు తెలంగాణకు 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, అందులో సగం మాత్రమే 15,924.87 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారన్నారు ఒక వైపు ఉత్పత్తిలో ఇబ్బందులతో పాటు తెలంగాణకు ఇచ్చే యూరియా కోటాలో కేంద్ర ప్రభుత్వం తగ్గింపులు చేయడంతో కోటా తగ్గిందని ఈ విషయమై కేంద్ర రసాయనాల శాఖ మంత్రికి వినతులు సమర్పించినప్పటికీ ఫలితం లేకపోయిందని దీంతో రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ ఇబ్బందికర పరిస్థితుల్లో ఆర్ఎఫ్సీఎల్ షట్‌డౌన్ కావడం పట్ల రైతుల్లో ఆందోళన నెలకొందని ఇలా షట్ డౌన్ చేయడం రెండోసారి అని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు.




## ఆదర్శనీయుడు సర్వాయి పాపన్న

- ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి
- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి



కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 18 (అక్షరం న్యూస్) బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో నడువాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. తిమ్మాపూర్ మండలం అల్గునూరులో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మానకొండూర్ మండలా ధ్యక్షుడు ముక్కెర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి హాజరై మానేరు బ్రిడ్జి వద్ద గల పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ.... బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి వీరుడు సర్వాయి పాపన్న అని కీర్తించారు. సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీత కార్మికుడిగా కొనసాగిన తన ప్రస్థానంలో అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాయోధుడు పాపన్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె నారాయణ గౌడ్, వెంకటేశ్వర్లు ఉల్లెంగుల, ఓదెలు, గుగ్గిళ్ళ, మహేష్ గుంజపడుగు, ఎస్.కె కొండవేని తిరుపతి, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ప్రజల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి.
- పట్టణంలోని అన్ని వార్డులలో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి
- బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 17 /అక్షరం న్యూస్ : గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం పట్టణం మొత్తం వర్షపు నీరు కారణంగా, డ్రైనేజీ వ్యవస్థ పొంగి పొర్లటం ద్వారా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని.. ప్రతి కాలనీలో జ్వర పీడితులు ఉన్నారనిపట్టణంలోని అన్ని వార్డులలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజారోగ్యం బాగు చేయాలని, వర్షాల కారణంగా అన్ని వార్డులలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయిందని కాలవులలో వ్యర్థాలు పేరుకుపోయిన కా రణంగా మురుగునీరు పోవడం లేదని అన్ని వార్డులలో విస్తృతంగా పారిశుధ్యం పనులు నిర్వహించాలని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు,

## జిల్లాస్థాయి వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

స్వాతి మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని వివిధ శాఖల ముఖ్య అధికారులతో సోమవారం స్పందన శ్రీ మైత్రి శ్రీ పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ సభ్యుల సమక్షంలో హొటల్ సాయి లీలా లో జిల్లా స్థాయి మీటింగ్ కే సురేష్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీమతి డాక్టర్ అన్న ప్రసన్న మేడం హాజరై మాట్లాడుతూ మహిళలు మరియు ఆడపిల్లల అభివృద్ధిలో ముందుండాలని ఆరోగ్యము కాపాడుకుని నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించినారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైనటువంటి అడ్వకేట్ ప్రదీప్ ,, అడ్వకేట్ రాజేందర్, అడ్వకేట్ కిరణ్ మాట్లాడుతూ వివిధ చట్టాల పైన అనగా వరకట్న వేధింపులు హింస, మానవ అక్రమ రవాణా, హెచ్ఐవి ఎయిడ్స్ చట్టము, ఆర్టికల్ 21 గురించి విపులంగా సభ్యులను ఉద్దేశించి అవగాహన కల్పించినారు. ఇట్టి కార్యక్రమానికి షీ టీం పెద్దపల్లి జిల్లా నుండి స్నేహలత మేడం , సురేష్ షీ టీం , భరోసా కోఆర్డినేటర్ ఆశ్రిత , టీబీ అలర్ట్ ఇండియా డిస్టిక్ ఇంప్లిమెంటేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ , టీబీ ఆఫీసర్ సుధాకర్, స్పందన శ్రీ మైత్రి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శారద, అన్న సంస్థ యొక్క సిబ్బంది ప్రేమ్ కుమార్, రెహమత్ బోర్డు డైరెక్టర్లు వివిధ ప్రాంతాల నుండి వచ్చినటువంటి సభ్యులు హాజరయ్యారు.



## ప్లాస్టిక్ రహిత సమాజం అందరి బాధ్యత



హుస్నాబాద్/సిద్దిపేట ఆగష్టు 18(అక్షరం న్యూస్)

దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుస్నాబాద్ టౌన్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహితం చేయాలని సంకల్పంతో రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ స్టీల్ బ్యాంకు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి భక్తుల సౌకర్యార్థం 13 రకాల వస్తువులు 150 సెట్లు పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దేవాలయ కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావు మరియు అర్చక సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఓఎస్డి శ్రీనివాస్ రెడ్డి, పిఎ మల్లేశం పిఏ కళ్యాణ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పున్న సది హక్కు శ్రీను వల్లపు రాజు చిత్తారి పద్మ పచ్చిమట్ల రాదా పూదరి శ్రీనివాస్ గౌడ్ బంక చందు వడ్డేపల్లి వెంకటరమణ మేకల వీరన్న బురుగు కిట్ట స్వామి మైదం శెట్టి వీరన్న పెరమాండ్ల నర్సాగౌడ్ కైల్ నాయక్ సావుల వెంకటస్వామి అర్చకులు తాటికొండ పరమేశ్వర్ సిబ్బంది నీల కుమారస్వామి పున్న హనుమంతు గీకురు రమేష్ వీర రాజు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు



కరీంనగర్/హుజురాబాద్ / ఆగస్టు 18/అక్షరం న్యూస్:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణ కేంద్రంలో సైదాపూర్ రోడ్ లో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో బీసీల రిజర్వేషన్ కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు గౌడ్ పంజాల తిరుపతి గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, చిట్టంపల్లి నాగరాజు గౌడ్, సొల్లు మహేందర్, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మార్త రవీందర్, తాండవరం విష్ణుమూర్తి, రజక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది.

జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 18/అక్షరం న్యూస్:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ హాజరై పాఠశాల ప్రాంగణంలో పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన పేర్కొన్నారు. పాపన్న స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని ఆయన అన్నారు. అనంతరం సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న భూస్వాములు దోరలు గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే ఒక రాజ్యాన్ని స్థాపించి 12000 సైన్యంతో మొగల్ సామ్రాజ్యం పై పోరాడి గోల్కొండ కోటను ఏలిన దీరుడుగా చరిత్రకెక్కిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గండి రంజిత్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెబ్బేట రవీందర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు బలరాం కుమారి, స్పందన, విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కురుమలుస్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి

- కురుమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కంచ రాములు



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 18: కురుమ లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా రంగాల్లో ముందుండాలని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచ రాములు పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని కురుమ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశానికి పేర్ని రవి అధ్యక్షతన వహించగా కంచ రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమ కులస్తులు పోటీ చేయాలని, వారి విజయానికి అందరం ఐక్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేతో మాట్లాడి కురుమ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో మిమ్మల్ని అన్ని రంగాల్లో ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు బొల్లం అజయ్, గాదె మహేందర్ రెడ్డి, గోరిగా రవి, లోనే శ్రవణ్ కుమార్, పెర్నె రవి, గుండా వెంకటయ్య, మల్లయాకయ్య, అనిల్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ యుద్ధ వీరుల మట్టిని కలశం యాత్ర కు స్వాగతం పలికిన యాదవ సంఘం నాయకులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

స్థానిక మున్సిపల్ ఆఫీస్ టి జంక్షన్ వద్ద కుచైనా భారత్ యుద్ధంలో యాదవులు సైనికులు ధైర్యసహసాలు ప్రదర్శించి అమరులైన యాదవుల మట్టిని కలశం తో సైనికులు దేశ యాత్రను చేపట్టారు. సోమవారం ఈ యాత్ర గోదావరిఖనికి చేరుకొని సైనికులు మాట్లాడారు. 1962లో జరిగిన చైనా భారతి యుద్ధంలో వేలాదిమంది సైనికులను యాదవ యుద్ధ వీరుల (రేసంగుల్ వార్) చంపారని తెలిపారు. ఈ యుద్ధంలో చనిపోయిన యాదవుల మట్టిని కలశంలో తీసుకొని దేశయాత్ర చేపడుతున్నామని తెలిపారు. రామగుండం నగరానికి యాదవ యుద్ధ వీరుల మట్టిని కలశం యాత్రకు యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెల్లి వారికి స్వాగతం పలికారు. గోదావరిఖనిలో అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియపరచారు. ఆర్మీలో ప్రత్యేకంగా యాదవుల రేజ్మెంట్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాతిపెల్లి రవి యాదవ్, మెండే లింగయ్య యాదవ్, బోయిన్ మల్లేష్ యాదవ్, పోచం యాదవ్, కొమ్ము కుమార్ యాదవ్, ఆర్కే యాదవ్, రాజన్న యాదవ్, చుక్కల శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అల్లూరి రవి కుమార్ యాదవ్, రేడియం శీను యాదవ్ సంఖ్యలో యాదవులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి

ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 18(అక్షరం న్యూస్)



ఓదెల మండలం కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ఆధ్వర్యంలో వివిధ కులాల సంఘాల నాయకుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ,పోత్కపల్లి ఎస్సై డికొండ రమేష్ ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య మండల పార్టీ అధ్యక్షులు మూలం ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సింగిల్ విండో డైరెక్టర్ చింతం స్వామి బొంగుని శ్రీనివాస్ బైరి రవి బోడకుంట చిన్నస్వామి ఐల స్వామి చింతల పరశురాం సిరిసేటి రాహుల్ పచ్చిమట్ల శ్రీనివాస్ ముంజల మహేందర్ మార్క సతీష్ హాజరవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జాగిరి అంజి గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న సామాన్య గీతా కార్మిక కుటుంబంలో పుట్టి 22 రాజ్యాలను జయించి చివరకు గోల్కొండ కోటను రాజధానిగా చేసుకుని ఏలిన చక్రవర్తిగా కీర్తింపబడ్డాడు. ఆనాటి కాలంలోనే ఆర్థిక సమానతను సామాజిక న్యాయాన్ని పాటించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడడం జరిగింది. తన చరిత్రను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఈరోజు ట్యాంక్ బండ్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ చేయడం హర్షినియమని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఆ మహనీయుని ఆశయ సాధన స్ఫూర్తిగా భావితరాలు పనిచేయాలని అన్నారు కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మరియు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్





జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్

### ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం లో పాపన్న విగ్రహ ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -18(అక్షరం న్యూస్ )

తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని రాజన్న సిరిసిల్లజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. సోమవారంసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని గూడెం గౌడ సంఘము సభ్యులు ఏర్పటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ను గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్, జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్, గౌడ సంఘం అనుబంధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల గౌడ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. పాపన్న విగ్రహం కు పూల మాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం అని కొనియాడారు. పాపన్న ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. సబ్బండ వర్గాలకు ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచి, ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని అన్నారు గౌడ సంఘము నాయకులు మాట్లాడుతూమాట్లాడుతూ సుమారు 350 ఏళ్ల క్రితం ఆనాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు , నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మరాఠయోధుడు చత్రపతి శివాజీ సమకాలికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. భావితరాలను చైతన్యవంతం చేసేందుకు స్ఫూర్తి ప్రదాతల విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారునాటి రాజులపై తిరుగుబాటు చేసి బహుజనులకు అండగా నిలబడి పోరాట పటిమతో గెలిచినట్లు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తూ ఆశయాలను నెరవేర్చ డానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు, మహిళా లు తదితరులు పాల్గొన్నారు



## సర్వాయి పాపన్న డాక్యుమెంటరీ పోస్టర్ ఆవిష్కరణ



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 18: కృత్రిమ మేధ (ఏఐ-టక్నాలజీ) సహాయంతో నిర్మిస్తున్న సర్వాయి పాపన్న డాక్యుమె మెంటరి పోస్టర్ ను మండలంలోని ఖిలాషాపూర్ లో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి సో వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం పోరాడిన సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని, ఆయన ఆశయాలను నేరవేర్చడానికి బహుజనులంగా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హింద్ మజూర్ సభ నాయకుడు ఈశ్వర్ ప్రసాద్, గద్దర్ గళం వ్యవస్థాపకుడు కొల్లూరు సత్తయ్య, జర్నలిస్తు ముద్దం స్వామి, గౌడ సంఘం నాయకులు వెంకన్న, శ్రీధర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ ఇండ్లను రంగాపూర్ నిరుపేదలకు ఇవ్వాలి.

**-మాజీ సర్పంచ్ బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్**



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 18/అక్షరం న్యూస్:

హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వేనెంబర్ 312లో జి ప్లస్ టూ పద్ధతిలో 372 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సర్వేనెంబర్ 212లో జి ప్లస్ టూ పద్ధతిలో 128 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేశారు. ఈ యొక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రంగాపూర్ గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇచ్చిన తర్వాతే హుజురాబాద్ పట్టణంలోని పేదలకు అందించలని రంగాపూర్ మాజీ సర్పంచ్ బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ అన్నారు. ఈ సందర్భంగా మింగి కరుణాకర్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇల్లు రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించారని ఈ యొక్క ఇళ్ల కేటాయింపులో రంగపూర్ గ్రామంలోని పేదలకు న్యాయం జరిగే విధంగా చూడాలని హుజురాబాద్ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## బహుజనులకు సరైన న్యాయం జరగడానికే బీసీ కులగణన

- సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితోనే పనిచేయాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 18: బహుజన పోరాట యోధుడు సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, బీసీలకు సరైన న్యాయం జరగడానికే ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టిందని స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు, బహుజన పోరాట వీరుడు సర్వాయి పాపన్న పురుడు పోసుకున్న జనగామ జిల్లా రఘునాధపల్లి మండలం ఖిలాషాపూర్ లోని పాపన్న విగ్రహానికి ఆయన 375వ జయంతి సందర్భంగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు పలువురు సోమవారం హలమాలలు వేసి నివాళులర్పించారు. ఖిలాషాపూర్ లో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ గడ్డ మీద పురుడు పోసుకున్న గొప్ప బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని. మూడు వందల యాభై సంవత్సరాల క్రితమే బహుజనుల రాజ్యాధికారం కోసం అలుపెరగని పోరాటాలు చేసిన మహా వీరుడని కొనియాడారు. సర్వాయి పాపన్న వి గ్రహ ఏర్పాటుకు హైదరాబాద్ నగరం నడిబొడ్డున సిఎం రేవంత్ రెడ్డి ఈ రోజు భూమి పూజ చేశారని తెలిపారు. బహుజన లకు సరైన న్యాయం జరగాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీ, కౌన్సిల్లలో తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడానికి కేంద్రానికి పంపించామని అన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకంగా వ్యవహరిస్తూ మోకాలడుతుందని, ఢిల్లీలోని జంతరమంతర్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో దర్నా చేసినప్పటికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతుందని అన్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, గౌడ సంఘం అధ్యక్షులు బండమీది వెంకన్న, రాజయ్య, బండమీది కుమార్, గడ్డంఅంజయ్య, భీమగోని చంద్రయ్య, యాదగిరి, విద్యాసాగర్, మీసాల సుధాకర్, శేఖర్, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.




# యాభై శాతం హద్దు తొలగేనా?

ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 18అక్షరం న్యూస్)

దేశ రాజకీయం మళ్ళీ బీసీల చుట్టూ తిరుగుతున్నది. ఇందుకు తెలంగాణ ఒక వేదికగా మారింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంచాయతీ రాజ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం స్థానాలను కేటాయించాలని నిర్ణ యించి శాసన పరమైన చర్యలు చేప ట్టింది. దీనిని పార్లమెంటు చేత ఆమోదిం పజేసి రాజ్యాంగం తొమ్మిదో షెడ్యూల్లో డానికి సన్నాహాలు మొదలు పెట్టింది. తమిళనాడులో చాలా కాలం కిందటే 68 శాతం కోటా అమల్లోకి వచ్చింది. అంతే కాకుండా కేసులు వేయకుండా న్యాయ సమీక్షకు అతీతం చేస్తున్న రాజ్యాంగం తొమ్మిదో షెడ్యూల్లో ఈ కోటాను

జి. శ్రీరామమూర్తి చేర్పించేలా కేంద్రంపై ఒత్తిడి కల్పించ తమిళనాడు ప్రభుత్వం చేర్పించుకున్నది.




తొమ్మిదో షెడ్యూల్లో చేర్చినా...

రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి, లక్షణానికి విరుద్ధంగా ఉండే చట్టాలను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చినా వాటిని సమీక్షించే అధి కారం తనకున్నదని సుప్రీంకోర్టు ప్రకటించి ఉంది. తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నట్లు పంచాయతీల్లో బీసీలకు 42 శాతం కోటా బిల్లును పార్లమెంటు ఆమోదించడం గానీ, అది 9వ షెడ్యూ లో చేర్చడం గానీ సులభ సాధ్యమైనవి కావు. కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లే పనులను బీజేపీ ఎందుకు చేస్తుంది? పని కాకపోతే బీజేపీ బీసీలకు వ్యతిరేకి అని ప్రచారం చేయవచ్చన్నది కాంగ్రెస్ ఎత్తుగడ.

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా కల్పిస్తే సుప్రీం కోర్టు మొత్తం రిజర్వేషన్లపై విధించిన 50 శాతం హద్దును అది మీర్ పోతుంది. ఇలా హద్దు మీరిన రిజర్వేషన్లను కోర్టులు చాలా సార్లు రద్దు చేశాయి. తాజాగా మహారాష్ట్రలో మరాఠాలకు కేటాయించిన 16 శాతం రిజర్వేషన్లు వివాదాస్పదమయ్యాయి. దీనితో మహా రాష్ట్రలో రిజర్వేషన్లు 50 శాతం హద్దును దాటిపోతున్నాయంటూ బొంబాయి హైకోర్టును కొందరు ఆశ్రయించగా అది వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాను 16 నుంచి 12 శాతానికి, విద్యాసంస్థల్లో 13 శాతానికి తగ్గించివేసింది. దీని మీద సుప్రీం కోర్టు స్టే ఇచ్చి,

### ఇప్పుడు విచారణ జరుపుతోంది. 1931 నాటి లెక్కలతో....

విచిత్రమేమిటంటే ఇదే కాంగ్రెస్ పార్టీ 1980-90 మధ్య పదేళ్ల పాటు మండల్ కమిషన్ నివేదికను అమలుపరచకుండా ఆటకెక్కిం చింది. 1990లో వి.పి.సింగ్ ప్రధానిగా ఈ నివేదికను పాక్షికంగా అమలుచేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లను ఆచరణలోకి తెచ్చారు. తిరిగి 2006లో మన్మోహన్ సింగ్ నాయక త్వంలోని యూపీఏ ప్రభుత్వం కేంద్ర విద్యా సంస్థలలోనూ బీసీలకు 27 శాతం కోటాను అమలు చేసింది. 1970లో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం నియమించిన బి.పి. మండల్ కమిషన్ 1931 కులగణన ప్రకారం దేశ జనాభాలో ఇతర వెనుకబడిన తరగతులవారు 52

శాతం ఉంటారని నిర్ధారించి, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించ కుండా ఉండేందుకు వారికి 27 శాతం కోటాను సిఫారసు చేసింది.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జాతీయ స్థాయిలో కుల గణన జరిపిస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. మోదీ ప్రభుత్వం ఈ విషయంలో తన చిరకాల వ్యతిరేకతకు తెర దించి, త్వరలో జరగబోతున్న దేశ జనాభా గణనలో భాగంగా కులాలవారీ గణనను చేపట్టడానికి అంగీకరించింది. ఇందుకు కారణం లేక పోలేదు. ఇంతవరకూ కేవలం ధనిక, మధ్యతరగతి వర్గాల పార్టీగా మాత్రమే ఉన్న బీజేపీ వైపు ఇప్పుడు పేదలు, అణగారిన వర్గాలు కూడా గణనీయంగా మళ్ళినట్టు భావిస్తున్నారు.

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని 1992 నవంబర్ 16న సుప్రీం కోర్టు తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం విధిం చింది. ఇంద్ర సాహనీ కేసు లేదా మండల్ కమిషన్ కేసుగా ప్రసి ద్ధమైన వ్యాజ్యంలో ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పు దేశంలో రిజ ర్వేషన్లపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాలను ప్రకటించింది. కులం ప్రాతిపదిక వెనుకబాటుతనాన్ని ఈ తీర్పు గుర్తించింది. అంటే సామాజిక న్యాయ అవసరం రాజ్యాంగ విహితమైనదని చెప్పింది. అదే సమయంలో పరిమితులను విధించింది. 50 శాతం హద్దు. బీసీలలో మీగడ వర్గం. లేదా ముందుబడిన వర్గాన్ని (క్రీమీ లేయ చన్ను) గుర్తించి కోటా నుంచి దూరం చేయడం, పదోన్నతులలో రిజర్వేషన్లు ఉండరాదనడం ఈ కోవలోకి వస్తాయి.

### కేంద్రం తలుచుకుంటే...

పదోన్నతులలో రిజర్వేషన్లను సుప్రీం కోర్టు రద్దు చేసినా 1995లో 77వ రాజ్యాంగ సవరణ ద్వారా 16(4)ను చేర్చి ఎస్సీ, ఎస్టీల విషయంలో వాటికి తిరిగి ప్రాణం పోశారు. వాస్తవానికి రాజ్యాంగం 340, 341, 342 అధికరణాలు బీసీ, ఎస్సీ, ఎస్టీల పరి స్థితులను మెరుగుపరచడానికి, వారి యెడల సానుకూల వివక్షను

1979లో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం నియమించిన బి.పి. మండల్ కమిషన్ 1931 కులగణన ప్రకారం దేశ జనాభాలో ఇతర వెనుకబడిన తరగతులవారు 52 శాతం ఉంటారని నిర్ధారించి, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండేందుకు వారికి 27 శాతం కోటాను మాత్రమే సిఫారసు చేసింది.

కేంద్రం తలచుకుంటే 50 శాతం హద్దును ప్రభావ రహితం చేయడం కష్టమేమీ కాదు. మెజారిటీ ప్రజలను నెమ్మదిగానైనా పైకి తేవడానికి ఉద్దేశించిన అధికరణాలు రాజ్యాంగం ప్రసాదించినవి కాగా, 50 శాతం హద్దు సుప్రీం కోర్టు మాత్రమే విధించినది.

ఉద్దేశించి చేర్చినవి. అయితే సుప్రీం కోర్టు 50 శాతం పరిమితి ఉల్లం ఘన రాజ్యాంగం 14వ అధికరణం హామీ ఇస్తున్న సమానత్వ సూత్రానికి విరుద్ధమని ప్రకటించింది. అత్యంత ప్రత్యేక పరిస్థితు లలో 50 శాతానికి మించి రిజర్వేషన్లను కేటాయించవచ్చని సైతం ఈ తీర్పు చెప్పింది. కానీ కోర్టులు ప్రధానంగా 50 శాతం హద్దును అమలు పరచడమే కర్తవ్యంగా తీర్పులు వెలువరిస్తున్నాయి.

కేంద్రం తలచుకుంటే 50 శాతం హద్దును ప్రభావరహితం చేయడం కష్టమేమీ కాదు. విద్యకు, హక్కులకు సుదూరంగా విసిరి వేసిన ప్రజలను పైకి తేవడానికి ఉద్దేశించిన అధికరణాలు రాజ్యాంగం ప్రసాదించినవి కాగా, 50 శాతం హద్దు సుప్రీం కోర్టు విధించినది. నిజానికి రాజ్యాంగం కేవలం సాంఘికంగా, విద్యా పరంగా వెనుకబడిన వర్గాలకే విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇచ్చింది. ఇందులో ఆర్థిక వెనుకబాటుతనం ప్రస్తావనే లేదు.. అయినా మోదీ ప్రభుత్వం 103 రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థిక బలహీన (ఈడబ్ల్యూఎస్) వర్గాలకు 10% రిజర్వేషన్లను కల్పించింది. ఇది 50 శాతం పరిమితిని దాటిపోడమే కదా! రాజ్య సభలో పిల్లి సుభాష్ చంద్రబోస్ ఈ విషయాన్నే ప్రశ్నించగా, సామాజిక న్యాయ శాఖ మంత్రి విచిత్రమైన సమాధానంతో సమర్థించుకున్నారు. ఇంద్ర సాహనీ కేసులో సుప్రీం కోర్టు విధించిన 50 శాతం హద్దు సామాజి కంగా విద్యాపరంగా (ఎస్.ఇ.బి.సి.) వెనుకబడిన వర్గాలకు మాత్రమే వర్తిస్తుందని, ఆర్థిక బలహీన వర్గాలకిచ్చిన 10 శాతం రిజర్వేషన్లకు,దానికి సంబంధం లేదని చెప్పారు. ఇటువంటి ద్వంద్వ ప్రమాణాలు రాజకీయ అవకాశవాదాన్నే రుజువు చేస్తాయి. అందుకే 'మేమెంద రమో మాకు అంత కోటా అనే నినాదం రోజు రోజుకీ పుంజుకుంటు న్నది. అందుకోసం మరొక రాజ్యాంగ సవరణ ద్వారా 50 శాతం హద్దును కూడా రద్దు చేయడమే ఏకైక మార్గంగా తోస్తున్నది.

**పని సుదర్శన్ జర్నలిస్ట్**

## ఎస్సీ బీసీ బహుజన ప్రజల కోసం పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి**


కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 18/అక్షరం న్యూస్:

ఎస్సీ బీసీ బహుజన ప్రజల కోసం పోరాటం చేసిన వీరుడు సర్వాయి పాపన్న అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి అన్నారు. జమ్మికుంట పట్టణంలో సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు ఆరెల్లి మల్లయ్య, నాగపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 350 సంవత్సరాల క్రితమే ఎస్సీ బీసీ బహుజన కులాల ప్రజలను అణిచివేతనకు గురి చేస్తున్న భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని ఉధృతం చేసి బహుజన కురస్తులందరినీ ఏకం చేసి మొగుల్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసి గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగరవేసి గోల్కొండ



సామ్రాజ్యాన్ని పరిపాలించారని గుర్తు చేశారు. సర్దార్ సర్వాయ పాపన్న పోరాట స్ఫూర్తిని ఆశయ సాధనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని సర్వాయిపేటలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి ఏర్పాటు చేసి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, మున్సిపాలిటీ కమిషనర్ మహ్మద్ ఆయాజ్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపాలిటీ మేనేజర్ రాజిరెడ్డి, అర్థిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, పూదరి రేణుక శివ గౌడ్, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ కౌన్సిలర్ బోగోని వీరన్న, గూడెపు సారంగపాణి, తోట స్వప్న, పిడుగు భాగ్యలక్ష్మి, బోగోని సదానందం, సట్ల చిరంజీవి రామచంద్రం, సంపత్, యూత్ నాయకులు సునీల్ ఖలీల్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విడుదలకు సిద్ధంగా అనుష్క ఘాటి




టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు- కొత్త లుక్ విడుదల చేశారు. విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలోవర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి

విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు- గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.

## ఇంటివాడు కాబోతున్న గాయకుడు సిప్లింగంజ్

**ప్రేమికురాలు హరిణిరెడ్డితో నిశ్చితార్థం**



బిగ్ బాస్ సీజన్ 3 విజేత, 'నాటు- నాటు-' పాటతో ఆస్కార్ వేదికపై తెలుగు పాటను నిలబెట్టిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేమికురాలు హరిణి రెడ్డితో ఇటీవల నిశ్చితార్థం జరుపుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎప్పుడూ తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటూ కనిపించే రాహుల్ ఈసారి మాత్రం తన నిశ్చితార్థ వేడుకను చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఎటువంటి అధికారిక ప్రకటన చేయకపోయిన, వారికి సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఫొటోలో రాహుల్, హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. రాహుల్ పాస్టెల్ లావెండర్ షేర్వానీలో రాయల్ లుక్‌లో కనిపించగా, హరిణి ఆరెంజ్ కలర్ లెహంగాను ధరించి తళుక్కుమంది. ఈ జంటని చూసిన వారంతా కూడా చూడముచ్చటగా ఉందంటు-న్నారు. మరి పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అనే దానిపై క్లారిటీ- రావలసి ఉంది. హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి సమాచారం లేనప్పటికీ, ఆమె కూడా టాలీవుడ్ ఇండస్ట్రీక్రి సంబంధించిన వ్యక్తిగానే భావిస్తున్నారు. యాంకర్ విష్ణుప్రియ, సింగర్ నోయల్, స్రవంతి చొక్కారపు, గీతా మాధురి, అరియానా, సన్నీ, జబర్దస్త్ రోహిణి, కరుణ భూషణ్ వంటి పలువురు ఇండస్ట్రీ ప్రముఖులు ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ శుభవార్త బయటకు వచ్చాక, రాహుల్ అభిమానులు సోషల్ మీడియాలో కంగ్రాట్స్ చెబుతున్నారు. గతంలో రాహుల్ సిప్లిగంజ్.. అషూ రెడ్డితో ప్రేమలో ఉన్నారని జోరుగా ప్రచారం సాగింది. ఇప్పుడు వాటన్నింటికి పులిస్టాప్ పడింది. ఇక రాహుల్ ప్రస్తుతం సింగర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. 'మరిపాలే', 'బోనాలే', 'పెదవలే పడితేనా', 'ఊహలు గుసగు సలాడే', 'నాటు- నాటు-' వంటి ఎన్నో హిట్ సాంగ్స్‌తో యువతను అలరిస్తూ వస్తున్నాడు. పర్సనల్ లైఫ్‌లో కూడా గుడ్ న్యూస్ చెప్పి ఫ్యాన్స్‌ని ఖుషీ చేశాడు.

# ఫోటోగ్రఫీ అంటే ప్రాణం



- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శీర్షిక
- ఫోటోగ్రఫీ అంటే ప్రాణం ,
- అద్భుతమైన ఫోటోలను తన
- కెమెరాలు బంధించడమే తన
- లక్ష్యం అదే ఇరుకుల్ల వీరేశం మాస్టర్ ఫోటో స్టూడియో జీవగాధ

ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 18(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన మాస్టర్ ఫోటో స్టూడియో యజమాని ఇరుకుల్ల వీరేశం మండలంలో ఫోటోగ్రాఫర్ అంటేనే గుర్తుకొచ్చేది వీరేశం వీరేశం స్టైలే వేరు పేదరికంలో యొక్క చిత్రాలు తీయడం ఛాయాచిత్రలో పేదల గౌరవాన్ని చిత్రీకరించడానికి కృషి చేయడం అదేవిధంగా పర్యావరణంపై అధిక దృష్టి సాధించడం అతని స్టైలు

మన సమాజంలో అనేక ప్రతిభావంతులు ఉన్నారు. కానీ అందరికీ వెలుగులోకి వచ్చే అవకాశం దక్కదు. పేదరికం, సదుపాయాల లేమి, మరుమూల ప్రాంతాల వెనుకబాటుతనం %-% ఇవన్నీ ప్రతిభను అణగదొక్కుతుంటాయి. అయినా, పట్టుదలతో, తపనతో ముందుకు వచ్చిన వారు మాత్రం చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి అరుదైన ప్రతిభావంతుడు ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం.

### పేదరికం నుండి ప్రతిభాపథం

వీరేశం బీద కుటుంబంలో జన్మించాడు. చదువుకి కూడా కష్టాలు, కెమెర కొనడం కూడా అసంభవం. కానీ ఆయన హృదయంలో ఒక తపన ఉంది. తన కంటికి కనిపించిన దృశ్యాలను %-% క్షణాల్లో తమ కెమెరాలో బంధించాలి, ఫోటోలో జీవం నింపాలి. కెమెరా లేని రోజుల్లో కూడా ఆయన కళ్ళే కెమెరాల్లా పనిచేశాయి. అద్దె కెమెరా అయినా, అప్పు చేసినా %-% ఆయన ఫోటోలు తీయడం ఆపలేదు.



### ఫోటోగ్రఫీ అంటే ప్రాణం

వీరేశం కి ఫోటోగ్రఫీ కేవలం వృత్తి కాదు. అది ఆయనకు ప్రాణం. ఆయన తీసిన ప్రతి ఫోటో ఒక కథ చెబుతుంది. రైతు చెమటలోని విలువ, చిన్నారి అమాయకత్వం, పల్లె వాతావరణంలోని ప్రశాంతత %-% ఇవన్నీ ఆయన చిత్రాల్లో ప్రతిబింబిస్తాయి. ముఖ్యంగా కాంతి%-%నీడల వినియోగంలో ఆయనకున్న ప్రత్యేక దృష్టి ఆయనను ఇతరుల కంటే భిన్నుడిగా నిలబెట్టింది.

### జాతీయ అంతర్జాతీయ గుర్తింపు



ఆయన ప్రతిభను గుర్తించకుండా వేదికలు వదల్లేదు. జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో ఆయన ఫోటోలు ప్రశంసలు అందుకున్నాయి. గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ వరుసగా ఆయన గెలుచుకున్నారు. అంతేకాకుండా ?150,000 విలువైన నగదు బహుమతులు కూడా ఆయన కష్టానికి ప్రతిఫలమయ్యాయి. ఒక పల్లె యువకుడి కలలు, కృషి అంతర్జాతీయ గుర్తింపుగా మారడమే ఆయన విజయగాథ.

### ప్రతిభకు అద్దం

వీరేశం గారి దృశ్యాలు కేవలం ఫోటోలు కావు. అవి మనసును తాకే కళాఖండాలు. ఆయన నమ్మకం సరళమైనదే 'అవార్డులు రాకపోవచ్చు, బహుమతులు తక్కువైనా కావచ్చు. కానీ నా ఫోటో చూసి ఎవరో ఒకరి హృదయం కదిలితే అదే నాకు అసలు బహుమతి."

### మనందరికీ సందేశం

ఇరుకుల్ల వీరేశం జీవితం మనకు ఒక స్పష్టమైన పాఠం నేర్పుతుంది. పేదరికం ప్రతిభను ఆపలేదని, అవకాశాల కొరత కలలను చంపలేదని, పట్టుదల ఉంటే ప్రపంచమే వేదిక అవుతుందని ఆయన నిరూపించారు.

ఇలాంటి ప్రతిభను మనం గుర్తించడం, ప్రోత్సహించడం మన బాధ్యత. ఎందుకంటే వీరే భవిష్యత్ తరాలకు ప్రేరణ.

**ఇరుకుల్ల వీరేశం ..క్షణాలను శాశ్వతం చేసిన ఫోటోగ్రాఫర్.**

# టీంకు కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడు

**ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ వెల్లడి**




గత సంవత్సరం జులైలో టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ సెలక్ట్ అయ్యాడు. అప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో భారత్ పెద్దగా విజయాలు సాధించలేదు. టీమ్ సెలక్షన్, స్ట్రాటజీల విషయంలో గంభీర్ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. నాలుగు టెస్ట్ సిరీస్‌లలో ఒకే ఒక్క గెలుపు దక్కింది. స్పెషలిస్ట్ ప్లేయర్స్ కంటే ఆల్ రౌండర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం, కీలక బౌలర్లపైనే అతిగా ఆధారపడటం వంటి నిర్ణయాలతో విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ ఛాలెంజెస్ ఉన్నప్పటికీ గంభీర్ మ్యాన్ మేనేజ్‌మెంట్‌లో మాత్రం హైలెట్ అయ్యాడు. యంగ్ ప్లేయర్లను ఇన్‌స్పైర్ చెయ్యడంలో, వారిలోని బెస్ట్‌ని బయటకు తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడు. టాప్, సీనియర్ ప్లేయర్లు రోహిత్, కోహ్లీ రిటైర్ అయ్యాక యంగ్ టీమ్ ఇండియాకి కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌లేటెస్ట్ ఇంటర్వ్యూలో చెప్పాడు. ప్రస్తుతం ఇండియా టీమ్ ట్రాన్సిషన్ ఫేజ్‌లో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ప్లేయర్లు రిటైర్మెంట్ ఇచ్చేశారు. మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా వంటి కీలక బౌలర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం లేదు. ఇప్పుడున్న టీమ్‌కి మరీ ఎక్కువ ఎక్స్‌పీరియన్స్ లేదు. కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ మాత్రమే ఎక్స్‌పీరియన్స్‌డ్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నారు. బుమ్రా, సిరాజ్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌ను లీడ్ చేస్తున్నారు. చాలామంది ప్లేయర్లు అరంగేట్రం లేదా లాంగ్ గ్యాప్ తర్వాత తిరిగి వచ్చినవారే. టీమ్ టఫ్ స్పాట్‌లో ఉంది. ఇలాంటి టైమ్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ యంగ్ టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్నాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ 'రెవ్‌స్పోర్ట్జ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. గంభీర్ స్ట్రెంత్ ప్లేయర్స్‌ని మోటివేట్ చేయడంలో ఉందని, అతడు టీమ్ ఇండియాకి ప్రాతినిధ్యం వహించడం గౌరవమని శార్ధూల్ చెప్పాడు. యంగ్‌స్టర్స్ టాలెంట్‌పై నమ్మకం ఉంచాడని, టీమ్ మీటింగ్స్‌లో గంభీర్ చెప్పిన మాటలను శార్దూల్ గుర్తుచేసుకున్నాడు. 'దేశానికి ఆడటం మీ అదృష్టం. మీకు నమ్మకం ఉంటే, మీరు ఓడించలేని ప్రత్యర్థి లేడు. ఇది మీ రోజు అయితే, మీరు ఎంతగా కోరుకుంటే, అంతగా విజయం సాధిస్తారు.' అని గంభీర్ చెప్పాడని వివరించాడు. హెడ్ కోచ్ మోటివేషన్‌తో, ఈ మైండ్‌సెట్ ప్లేయర్స్‌లో కనిపించింది. వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యంగ్ ప్లేయర్స్ గంభీర్ గైడెన్స్‌లో డెవలప్ అయ్యారు. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇబ్బంది పడిన శార్దూల్ కూడా గంభీర్ తన కాన్ఫిడెన్స్‌ని బూస్ట్ చేశాడని చెప్పాడు. యంగ్ ప్లేయర్స్‌లోని ఎనర్జీని యూజ్ చేసుకోవడం గంభీర్ విధానం. మోడర్న్ క్రికెట్‌లో, కోచ్ పాత్ర టెక్నికల్ ఛేంజెస్ కంటే, నమ్మకాన్ని పెంపొందించడంలోనే ఎక్కువగా ఉంటుందని గంభీర్ అర్థం చేసుకున్నాడు. తమను తాము నిరూపించుకోవడానికి ఆసక్తిగా ఉన్న యంగ్ ప్లేయర్స్‌కి గైడెన్స్ ఇచ్చాడు. 'యంగ్ ప్లేయర్స్ జట్టులో ఉన్నప్పుడు, వారు ప్రపంచం ముందు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఏదైనా చేస్తారు. అదే టీమ్ ధైర్యాన్ని పెంచింది. మా జట్టును ముందుకు నడిపించింది' అని శార్దూల్ వివరించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609